WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091



Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 68
బుధవారం
13.11. 2024




# అమృత్ అవినీతిపై ఆధారాలున్నాయ్

**అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు**

**కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుంటే ప్రధాని ఏం చేస్తున్నట్లు**

**త్వరలోనే పొంగులేటి, రేవంత్ పదవులు పోతాయ్**

**రూ.8,888 కోట్ల పనులపై విచారణ చేపట్టాలి**

**రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా : కేటీఆర్**

న్యూఢిల్లీ, నవంబర్ 12 : తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర

మిగతా 2 లో

# రైతు భరోసా ఏది?

- యాసంగి సాగుకు సిద్ధం
- పెట్టుబడి సాయం ఊసెత్తని సర్కారు
- ఆందోళనలో అన్నదాతలు

**వారధి న్యూస్, మెదక్ బ్యూరో :** గతేడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా ఎకరాకు రూ.7.500 చొప్పున రూ.15వేలు ఇస్తామని చెప్పారు. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా పెట్టుబడి సాయం పై స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికే వానకాలం సీజన్ గడిచిపోయింది. యాసంగి సీజన్ రానే వచ్చింది.

మిగతా 8 లో



వానాకాలం సీజన్ ముగిసింది యాసంగి వచ్చింది. అయినా ప్రభుత్వం రైతు భరోసా పై స్పష్టత ఇవ్వడం లేదు. కనీసం ఈ సీజన్లోనైనా పెట్టుబడి సాయం అందుతుందా.? అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో సుమారు ఐదు లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉండగా. ఏటా మూడు లక్షల పైచిలుకు ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. కాగా గత ప్రభుత్వం 2018 వానాకాలం నుంచి 2023 యాసంగి వరకు వరుసగా 12సార్లు పెట్టుబడి సాయం అందించింది సీజన్ ఆరంభానికి ముందే రైతుబంధు ఇవ్వడంతో సకాలంలో రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకుని పంటలు సాగు చేశారు. 2018 వానా కాలంలో పథకాన్ని ప్రారంభించి 2018 వరకు ఎకరాకు రూ: 4 వేల చొప్పున ఏడాదికి రూ. 8 వేల సాయం అందించారు. అయితే 2019 వానకాలం సీజన్ నుంచి ఎకరాకు రూ.5 వేల చొప్పున ఎకరానికి ఏడాదికి రూ. 10. వేలు అందించారు 2023 యాసంగి వరకు గత ప్రభుత్వం జిల్లాకు రూ.2.128.63 కోట్లు రైతుబంధు రూపంలో రైతులకు అందజేసింది 2023లో యాసంగిలో జిల్లాలోని 2.63.933 మంది రైతులకు3.89 లక్షల ఎకరాల భూమికి రూ. 194.54 కోట్ల పెట్టుబడి సాయం ఇచ్చింది.

# రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

**గ్రామాలల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్**



హైదరాబాద్, నవంబర్ 12 : భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరె-స్టు చేయడాన్ని

మిగతా 2 లో



02

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు

తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



నాసిరకం, నకిలీ మెడిసిన్

## తయారీపై నజర్

- కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ
- అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర

03

“

ఫార్ములా ఈ- రేసింగ్ ఇష్యూలో గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. విచారణ నుంచి తప్పించుకునేందుకు ఆయన ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని ఆరో పెంచారు. అమృత్ టెండర్లలో తనపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. లగచెర్ల గ్రామంలో అధికారులపై దాడి చేసిన వారిని, అందుకు ఉసిగొల్పిన వారిని వదిలిపెట్టబోమని వారంతా ఊచలు లెక్క పెట్టాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాటాడిన ఆయన.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులు చేసిన వారిని బీఆర్ఎస్ నేతలు సమర్థించడాన్ని ఆయన తప్పు పట్టారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రజాప్ర తినిధులపై ఇలాగే దాడులు జరిగితే కేటీఆర్ ఇలాగే సమర్థిస్తారా? అంటూ ప్రశ్నించారు.

## గవర్నర్ అనుమతి రాగానే

# కేటీఆర్‌పై చర్యలు



**ఈ- రేసింగ్ విచారణ నుంచి తప్పించుకునేందుకే.. కేటీఆర్ ఢిల్లీ పర్యటనలు**

- అమృత్ టెండర్ల ఆరోపణల్లో వాస్తవం లేదు
- అధికారులపై దాడులు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- దాడి చేసిన వారిని బీఆర్ఎస్ ఎలా సమర్థిస్తుంది?
- మహారాష్ట్రలో బీజేపీని గెలిపించాలని పరోక్షంగా కేటీఆర్ కామెంట్స్
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్

న్యూఢిల్లీ, నవంబర్ 12 : వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికా రులపై జరిగిన దాడిపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఆఫీసర్లపై దాడి చేసిన వారిని, ఆ దాడికి ఉసిగొల్పిన వారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని తెలిపారు. అధికారులను

మిగతా 2 లో

# కాంగ్రెస్ ఏటీఎంగా తెలంగాణ

**ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో పేదల నడ్డివిరుస్తున్నారు**

**రాహుల్.. తెలంగాణ అభివృద్ధిపై చరకు సిద్ధమా?**

**ముంబయి ప్రెస్ క్లబ్లో డిస్కస్ చేద్దాం : కిషన్ రెడ్డి**



ముంబై నవంబర్ 12 : తెలంగాణలో కాంగ్రెస్ అభి వృద్ధి చేసిందని, హామీలు నెరవేర్చిందని భావిస్తే చ ర్చకు రాహుల్ గాంధీ ముంబై ప్రెస్ క్లబ్ కు రావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. రాహుల్, రేవంత్ జోడీ తెలంగాణ ప్రజలను మోసం చేసినట్లు గానే మహారాష్ట్ర ప్రజలను మోసం

మిగతా 2 లో

# కాంగ్రెస్ ఫార్మాట్ మార్చుకోవాలి



**ఉద్యమ సమయంలో నేను గులాబీ పార్టీలో చేరలేదు**

02

- కేసీఆర్కు ఫైనాన్స్ మాత్రమే చేశా
- ఉద్యమాన్ని పెట్టుబడిగా మార్చుకున్న కేసీఆర్
- తెలంగాణలో పెట్టుబడులకు కేంద్రం అడ్డు : సీఎం



# కేంద్ర మంత్రి ఖట్టర్ భట్టి భేటీ

కేటీఆర్ ఫిర్యాదు చేసిన మరునాడే.

ఢిల్లీలో విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరు

02

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# గవర్నర్ అనుమతి రాగానే
# కేటీఆర్‌పై చర్యలు

మొదటి పేజీ తరువాయి

చంపాలని చూస్తున్న వారిని బీఆర్ఎస్ ఎలా సమర్థి స్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిని బీఆర్ఎస్ నేతలు సమర్థించడాన్ని ఆయన తప్పుపట్టారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులు జరిగితే కేటీఆర్ ఇలాగే స్పందిస్తారా? అంటూ నిలదీశారు.

గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్పై చర్యలు

గవర్నర్ నుంచి అనుమతి రాగానే ఫార్ములా ఈ– రేసు కేసులో కేటీఆర్పై చట్టపరమైన చర్యలు ఉంటాయని సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబం దోచుకున్న రూ.వేల కోట్లపై చర్చ జరగకుండా ఉండటానికి తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని. విచారణ నుంచి, తప్పిం చుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ పర్యటన చేస్తున్నారని ఆరోపిం చారు. బీజేపీ అవినీతి పార్టీ అని మాట్లాడిన బీఆర్ఎస్.. తిరిగి ఆ పార్టీ నేతలకే వినతి పత్రాలు ఇస్తున్నదంటూ ఏద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి సారి అధికారం



కోల్పోయిందని, రెండో సారి డిపాజిట్లు కోల్పోయిందని, మూడో సారి మెదడునూ కోల్పోయిందని విమర్శలు గుప్పించారు. వారిని చూసి జాలి పడటం తప్ప మరేమి చేయలేమన్నారు.

**అమృత్ టెండర్లపై ఆరోపణలు అవాస్తవం : రేవంత్ రెడ్డి**

మహారాష్ట్రలో బీజేపీని గెలిపించాలని పరోక్షంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని, దీని ద్వారా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే నని అర్థం అవుతుందన్నారు. అమృత్ టెండర్లలో తనపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. అభ్యంతరాలు ఉంటే న్యాయపరంగా పోరాడా లని సూచించారు. బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్న సృజన్రెడ్డి కంపెనీకి గతంలో బీఆర్ఎస్ రూ.వేల కోట్ల టెండర్లు అప్ప గించిందని ఆరోపించారు. సృజన్రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి స్వయానా అల్లుడనే విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు.

# కాంగ్రెస్ ఫార్మాట్ మార్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఉద్యమ సమయంలో కేసీఆర్కు ఫైనాన్స్ చేశానని, గులాబీ పార్టీలో పని చేయలేదని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో విద్యార్థులు, పారిశ్రామికవే త్తలు ఉ ద్యమానికి మద్దతు ఇచ్చారని, దానిని కేసీఆర్ పెట్టుబడిగా మార్చుకున్నారని రేవంత్ ఆరోపించారు. తాను చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేశానని స్పష్టం చేశారు. మంగళవారం ఢిల్లీలో ఓ టీవీ చానల్ ప్రోగ్రామ్లో మాట్లాడిన ఆయన.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**పదిసార్లు కూడా సెక్రెటేరియట్ కు రాలేదు.**

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ పరిసార్లు కూడా సచివాలయానికి రాలేదని, తాను పది నెలల్లో ప్రతిరో జూ సచివాలయానికి వెళుతున్నానని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రతిపక్షంలో ఉండి శాసనసభకు రావడం లేదని చెప్పారు. కేసీఆర్ ధర్నాచౌక్ను మూసేస్తే తాము ఓపెన్ చేశామని, ఇప్పుడు హరీశ్ రావు, కేటీఆర్ అక్కడకు వస్తున్నారని, తద్వారా తాము ఎంత ప్రజాస్వామ్యయుతంగా ఉ న్నామో చూడాల న్నారు. తెలంగాణ అప్రోచే కాంగ్రెస్ అప్రోచ్.. తెలం గాణ రైజింగ్ కాంగ్రెస్ అప్రోచ్ అని స్పష్టం చేశారు. పీఎం మోడీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను ఖతం చేసేం దుకు ఆయన స్థాయిలో ప్రయత్నిస్తున్నారంటూ రేవంత్ ఆరోపించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా పెట్టుబడిదారు ప్రయత్నిస్తే గుజరాత్ వెళ్లాలని ప్రధానమంత్రి ఆఫీసు చెబుతోందని పేర్కొన్నారు. ఆయన గుజరాత్కు ప్రధానమంత్రిలా భావిస్తున్నార న్నారు. 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అని ప్రధానమంత్రి మోడీ చెబుతున్నారని, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర లేకుండా ఎలా అది సాధ్యం అంటూ రేవంత్ ప్రశ్నించారు. మహారాష్ట్ర నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థ ఉ న్న రాష్ట్రం, ఆర్థిక రాజధాని, రాజకీయంగా రెండో ప్లేస్ లో ఉండవచ్చన్నారు. మహారాష్ట్ర నుంచి 17 భారీ పె ట్టుబడులు గుజరాత్కు తరలించారని, ఈ విధానం స రైంది కాదన్నారు. ప్రధానమంత్రి జడ్జిలా ఉండాలని, ఒ కరి తరపున వకాల్తా పుచ్చుకోకూడదంటూ అక్షేపిం చారు.

**కాంగ్రెస్ ఫార్మాట్ మార్చుకోవాలి.. 20–20 ఆడాలి**

కాంగ్రెస్ నాయకులు టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నారని, ఇప్పుడు 20–20 ఫార్మాట్ నడుస్తోందని, మేం ఫార్మాట్ ఆడాలని, లేదా ఫార్మాట్ మార్చుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఎంత మంచి ఔషధానికైనా ఎక్స్పైరీ డేట్ ఉంటుందని, ఇప్పుడు విభజన కార్యక్ర మాలకు గడువు ముగిసిందని వెల్లడించారు. బీజేపీకి జాతీయ ప్రయోజనాల కన్నా భావోద్వేగ రాజకీయాలు చేయడం తెలుసని విమర్శించారు. రామ్నాథ్ గోయెం కా నుంచి అనంత్ గోయెంకా వరకు ఒక వరుస ఉందని, రాహుల్ గాంధీ విషయంలోనూ అదే తీరు ఉంటుందన్నారు. మోతీలాల్ నెహ్రూ, జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియాగాం ధీ నుంచి రాహుల్ గాంధీ.. ఇది తమ కుటుంబం బా ధ్యత అనుకుంటారని చెప్పారు. దేశంలో 140 కోట్ల ప్రజలు కూడలిలో ఉన్నారని. ఈ దేశంలో సిద్ధాంతప రమైన రాజకీయాలా...? స్విగ్గీ రాజకీయాలా..? కూట మీ ప్రభుత్వాలా..? ప్రభుత్వం ఏర్పడితే చాలా... ఎటు వెళ్లాలి అనేది తేల్చుకోలేకపోతున్నారు. అయితే రీఓరి యెంటేషన్ అవసరమని, తాత్కాలిక ఉపశమనం కో సం ప్రయత్నిస్తే దీర్ఘకాలిక ప్రయోజనాలు దక్కవన్నారు.

# పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

## తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు

## తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ




హైదరాబాద్,నవంబర్12 : పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# బీఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

## కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

## అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం

### అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ

### మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక



హైదరాబాద్,నవంబర్12 : లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉ ందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ .. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్దతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌ తికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్దతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

# కేంద్ర మంత్రి ఖట్టర్ భట్టి భేటీ

## కేటీఆర్ ఫిర్యాదు చేసిన మరునాడే.

### ఢిల్లీలో విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరు

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనో హర్లాల్ ఖట్టర్ అధ్యక్షతన రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్పో సెంటర్లో మంగళవారం నిర్వ హించిన ఈ మీటింగ్కు తెలంగాణ తరఫున ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ హాజర య్యారు. తెలంగాణ రాష్ట్రానికి సంబం ధించిన విద్యుత్ సంబంధ అంశాలపై ఖట్టర్తో భట్టి విక్రమార్క ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు.

# అమృత్ అవినీతిపై ఆధారాలున్నాయ్

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021–22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు.

మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

# కాంగ్రెస్ ఏటీఎంగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి



చేయాలని చూస్తు న్నదని ఆరోపించారు. తెలంగాణాలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99% ఇంకా ప్రారంభమే కాలేదని పేర్కొ న్నారు. మంగళవారం ముంబైలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేసిందో వివ రించ డానికే మహారాష్ట్రకు వచ్చినట్లు తెలిపారు. రుణమాఫీ ఇప్పటికీ పూర్తిస్థా యిలో చేరలేదన్నారు. మహిళలకు ఇస్తాన్న రూ. 2500, రైతు భరోసా కింద రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం, వివిధ పంటలకు రూ. 500 బోనస్ ఇప్పటికీ నెరవేర్చలేద న్నారు. ఒక్క ఇందిరమ్మ ఇంటిని కూడా ఇవ్వలేద న్నారు. మరోవైపు మూసీ పునరుజ్జీవం పేరుతో దశా బాలుగా ఉంటున్న వారి ఇండ్లను కూలగొడుతున్నా రని పేర్కొన్నారు మెనిఫెస్టో మొదటి పేజీలోని పథకాలే అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులు.. ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని పేర్కొ న్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందన్నారు. తెలంగాణాలో రాహుల్, రేవంత్ టాక్స్ పేరుతో ప్రజల నడ్డి విరుస్తునా తన్నారు.

# రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి



మొదటి పేజీ తరువాయి

తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారీపై నజర్

**కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ**

**అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర**



హైదరాబాద్,నవంబర్ 12 : నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్నిడ్రగ్ కంట్రోల్ అథారిటీ అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ పక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించక పోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించ గలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హాస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేలో వ్యక్తిగత వివరాలు ఎందుకు

**ప్రజలకు అనుమానాలు రావడం సహజం**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



వరంగల్,నవంబర్12 : సమగ్ర ఇంటింటి సర్వేలో వ్యక్తిగత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇన్ని ప్రశ్నలతో ప్రజల వద్దకు వెళితే వారు సహజంగానే అనుమానిస్తారని అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన కోసమే సర్వే చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని, మైనార్టీ నాయకులను అణిచివేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎప్పుడో అమలు చేస్తారో కాంగ్రెస్ పార్టీకే తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా, రూ. రెండు లక్షల రుణమాఫీ కూడా చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఏ మంత్రి ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తమ్మినేని అన్నారు.

# బీఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన..?

**దాడిలో బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు**

**దాడికి పాల్పడేలా సురేశ్‌ను ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి**

**కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి**

**దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు**

**పరారీలో పట్నం అనుచరుడు సురేశ్**

**రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు**



హైదరాబాద్,నవంబర్ 12 : ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తిగత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిషనల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించు కోనేందుకు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడంతో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పంతాలకు పోవద్దని సిఎంకు ఆనాడు చెప్పా

**జీవనాధారం పోతుందన్న ఆందోళనలో రైతులు: అరుణ**

వికారాబాద్,నవంబర్12 : ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డికి తాను సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని అన్నారు. తమ జీవనాధారం పోతుందని ఆందోళనలో వారు ఉన్నారని అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారని డీకే అరుణ తెలిపారు. ఇదిలావుంటే కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతులపై అక్రమ కేసులు సరికాదన్నారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీకోసం భూములు సేకరించినప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేసులను తప్పదోవ పట్టించే యత్నం

**ఢిల్లీలో ఫిర్యాదులతో కెటిఆర్ హైడ్రామా**

**కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ కానున్న రేవంత్**

న్యూఢిల్లీ,నవంబర్ 12 : మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు కెటిఆర్ ఢిల్లీ మెట్లెక్కారు. బిజెపిపై నమ్మకం లేదంటూనే, అదే ప్రభుత్వానికి జఫిర్యాదులు మోసుకెళ్లారు. తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ పదకొండు నెలల రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని ఆయన వలపోస్తున్నారు. ఈక్రమంలో ఢీల్లీకి వెళ్ల అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. మొత్తంగా ఇన్ని రోజులు తెలంగాణకే పరిమితమైన కుంభకోణాల రాజకీయం ఇప్పుడు ఢిల్లీ చేరింది. తెలంగాణకు చెందిన కీలకమైన ముగ్గురు వ్యక్తులు హస్తినలో మకాం వేసారు. ఎవరి పనుల మీద వారు ఢిల్లీ వెళ్లినా రాజకీయ కోణంలో కొంత ఆసక్తి కలుగుతోంది. రాజకీయం ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చెప్పలేం. ఇప్పటికే రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫిర్యాదు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి హస్తిన వెళ్లారు. మరోవైపు గవర్నర్ ఢిల్లీ పర్యటన అనేక చర్చలకు దారి తీస్తోంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి హడావిడి చేస్తున్న సమయంలోలోనే సీఎం రేవంత్ రెడ్డి కూడా మగంళవారం ఢిల్లీ పర్యటన ఆసక్తిని రేపుతోంది. దీపావళి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీలో చాలా పెద్ద చర్చ జరుగుతోంది. మరోవైపు త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ అభ్యర్థులను కూడా ఖరారు చేయాల్సి ఉంది. వీటితోపాటు ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు ఏకంగా కేంద్రమంత్రులకే ఫిర్యాదులు కూడా చేసింది. ఇన్ని అంశాలు ప్రచారంలో ఉండగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం ఆసక్తిని కలిగిస్తోంది. కేవలం అధిష్టానం పెద్దలను కలవడానికే ఢిల్లీకి వస్తున్నారని అందరికీ తెలిసిందే. ఈ మధ్య మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి ఏమైనా ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీలో ఉండగానే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఢిల్లీ వెళ్లడం చర్చనీయాంశం అవుతోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు దర్యాప్తు సంస్థలు విన్నవించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. ఈ విషయంపై ఇంకా గవర్నర్ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఈ అంశంపై క్లారిటీ కోసం ఢిల్లీ వెళ్లారా లేకుంటే సాధారణంగా వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మొత్తంగా రేవంత్‌పై ఆరోపణలతో తమ తప్పులను కప్పిపుచ్చుకునే భారీ యత్నాల్లో కెటిఆర్ ఉన్నారు. ఆయన ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికే వెళ్లారని మంత్రులు పొన్నం, పొంగులేటిలు ఇప్పటికే ఆరోపించారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



## వాహనాలు తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**వారధి న్యూస్ ,ఆత్మకూర్‌బీ** ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుధ వాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహనదారులు తమ యొక్క వాహన సంబంధిత పత్రాలు వెంబడవుంచుకోవాలని, హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నరేందర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన విద్యాధికారి



**వారధి న్యూస్, అమరచింత:** అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో మంగళవారం ఉదయం మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ సింగంపేటలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి మంచిగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, ఉపాధ్యాయులు సంధ్య పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**వారిధి న్యూస్ బీఆత్మకూర్.,** ఆత్మకూరు పట్టణంలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ జాతర మైదానంలోని వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 16 లక్షలతో వీటిని నిర్మించినట్లు ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఆమెకు అభినందనలు తెలిపారు. ప్రజలు వీటిని వినియోగించుకోవాలని చైర్ పర్సన్ కోరారు.



## సిఎంఎఫ్ ఆర్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత

**వారధి న్యూస్,మహబూబాబాద్ జిల్లా:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం లో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాల బాధితులకు 9,75,500/-తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల విలువగల సిఎంఎఫ్ఆర్ చెక్కులను అందజేశారు వారి వెంటఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొడ శ్రీను,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన ఉడిత్యాల లక్ష్మమ్మ(30) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విరి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ వనపర్తి దేవేందర్, కొంగళ్ల శ్రీను, అల్లే మల్లేష్, చారుకొండ రాజు, సత్తయ్య, చిన్న వెంకటయ్య, నర్సింహా, చిన్న లింగం, పాండు గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలసి ఈవీఎం గోదాంను మంగళవారం పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈవీఎం గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాం వద్ద భద్రతా విధానం గురించి పలు సూచనలు చేశారు. గోదాం వద్ద భద్రతా సిబ్బంది పటిష్ట నిఘాను ఉంచాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. భద్రత రిజిస్టర్ లో సంతకం చేశారు. గోదాం నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు అందించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, ఎలక్షన్ డిటి రఘు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంకటయ్య, రామకృష్ణ, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులపై దాడికి దిగడం హేయమైన చర్య

- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



**వారధి న్యూస్ :మెదక్ బ్యూరో :** జిల్లా అధికారులపై రైతుల పేరుతో కొందరు దాడికి దిగడం హేయమైన చర్యని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ స్థాపన కోసం రైతుల మరియు గ్రామస్తుల అభిప్రాయా సేకరణ కోసం అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైరాజరైనందున లగచర్లలోని ప్రతిపాదిత ఫార్మా కంపెనీ ప్రదేశంలో రైతులు గ్రామస్తులతో కలిసి గూమిగుడి ఉన్న ప్రదేశానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ పై రైతుల పేరుతో కొందరు దాడికి యత్నించడం, జిల్లా అధికారులపై దాడికి దిగడం తగదని ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉన్నచో గ్రామ సభకు హాజరై విన్నవించాలని, అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తారని, ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా జిల్లా యంత్రాంగం పాటిస్తుందని అన్నారు. జరిగిన సంఘటనకు నిరసనగా మంగళవారం జిల్లాలోని ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో వీధులకు హాజరై నిరసన తెలియజేశారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, మెదక్ నర్సాపూర్ యూనిట్ ల అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి ఉద్యోగులు విక్రమ్ స్వామి, శ్రీను, సలీం, వెంకటేశంలు పాల్గొన్నారు.

## మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో మహిళల సమస్యల పరిష్కారం

- భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శినేదునూరి జ్యోతి




**వారధి న్యూస్,మహబూబాబాద్ జిల్లా:** ప్రకృతిలో మానవ సమాజంలో స్త్రీ సగభాగం కనుక ఆమెకుసమాజంలో సగభాగం హక్కులు బాధ్యతలు పురుషునితో సమానంగా ఉండాలని నేదునూరి జ్యోతి తెలిపారు. మంగళవారం రోజున మహబూబాబాద్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం కురవి మండల పార్టీ కార్యాలయంలో పద్మ అధ్యక్షతన జరిగినది సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరై నేదునూరి జ్యోతి, ఏపూరి లతదేవి మాట్లాడుతూ మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణం కొరకు, స్త్రీ విముక్తి పోరాటాలు విజయవంతం కావాలని అందుకు మహిళ క్రియాశీల పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్త్రీలను లక్షాధికారి చేస్తానని చెప్తున్న పాలకులు ముందుగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తూ మహిళా సాధికారికత వైపు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యాన్ని నిషేధించి అశ్లీల సాహిత్యాన్ని సమాచార వ్యవస్థను అరికట్టి, స్త్రీకి రక్షణ కల్పించడం మరింత కఠిన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబ లక్ష్మి కొరివి మండల కార్యదర్శి కరణం రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ ఫాతిమా యకమ్మ, పద్మ లక్ష్మి రాణి, మాలి, హాలిమ మాధవి, భాగ్యమ్మ,రాజన్న, ఉపేంద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

- డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్




**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలోడివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రంగారెడ్డి జిల్లాలో యూత్ డిక్లరేషన్ ను ప్రకటించారు కానీ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం మారుతే నిరుద్యోగుల ఉద్యోగాలు వస్తాయని ఎన్నో ఆశలతో ఉన్న యువతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు యూత్ డిక్లరేషన్ లో ఐదు అంశాలు ఉన్న ఏ ఒక్కదాన్ని అమలు చేయడం లేదని ఆయన అన్నారు రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న ప్రభుత్వాలు మాత్రం సమస్యను పరిష్కారం చూపడంలో విఫ్లమయ్యాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా యూత్ డిక్లరేషన్ లో ఉన్న అంశాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే గీత డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంపల్లి అశోక్ డివైఎఫ్ఐ నాయకులు నాగపూర్ మధు, ఆంజనేయులు, కురుమయ్య ,మహేష్ ,బద్రి, శివ,వినోద్,అనిల్ ,సుల్తాన్, రాజు, చందు పాల్గొన్నారు.



## రైతులు దళారుల చేతిలో మోస పోవద్దు : మార్కెట్ చైర్ పర్సన్ ప్రమోదినీ

**వారధి న్యూస్, పెబ్బేర్:** రైతులు వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకోవాలి అని వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ప్రమోదిని రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు పెబ్బేరు వ్యవసాయ మార్కెట్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంబించి మాట్లడుతూ రెట్కతులు బయటి దళారుల చేతిలో పడి మోస పోవదని తెలంగాణ వ్యాప్తంగా రైతులు పండించిన వరి కోనుగోలు కోసం. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షవాతి అని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ మోతె రాములు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, రైతు కమిటీ మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు,మండలం సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, శివసాయి, లక్ష్మన్, .రాము మండల యువజన కాంగ్రెస్ నాయకులు , శివకుమార్ రాజేష్,, జగదీష్, రాములు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిజ్ఞ దివాస్ సభను విజయవంతం చేద్దాం

- స్వేరోస్ రాష్ట్ర నాయకులు దేవన్న

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సింగిల్ విండో ఫంక్షన్ హాల్ లో నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకుల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్వేరోస్ రాష్ట్ర నాయకులు దేవన్న మాట్లాడుతూ ఈనెల 24న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ప్రతిజ్ఞ దివస్ సభను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ దివాస్ సభ విజయవంతం చేయడం కోసం జిల్లా నాయకులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు గిద్ద విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కృష్ణ, సీనియర్ స్వేరో నాయకులు దుబ్బ నాగేష్,

ఉపాధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము,సంపత్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు అంతటి ఆనంద్, కృష్ణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## చట్టబద్ధమైన దత్తతపై అవగాహన

**వారధి న్యూస్,వనపర్తి :** వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్టబద్ధమైన దత్తత అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ మాట్లాడుతూ, సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ మరియు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశంలో చట్టబద్ధమైన దత్తతలను ప్రోత్సహించడానికి నవంబర్‌ను జాతీయ దత్తత అవగాహన నెలగా జరుపుకుంటున్నట్లు వివరించారు. ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ అనాథ పిల్లలు, వదిలి వేయబడిన పిల్లలు, సరండర్ చేసిన పిల్లలను బాలల సంక్షేమ సమితి ద్వారా లీగల్‌గా ఫ్రీ ఫర్ అడాప్షన్ గా గుర్తించి, కారా ద్వారా దత్తతకు అందజేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు లేని తల్లితండ్రులు కారా వెబ్సైట్ ద్వారా పిల్లల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

అలాగే, దత్తతకు కావలసిన దంపతుల వయస్సు పరిమితులు:

0-2 సంవత్సరాల పిల్లలు తీసుకోవాలనుకుంటే, దంపతుల ఉమ్మడి వయసు 85 సంవత్సరాలు లేదా ఒక్కరికి 40 సంవత్సరాల వయసు ఉండాలి.

2-4 సంవత్సరాల పిల్లలకు 90 సంవత్సరాల ఉమ్మడి వయసు లేదా ఒక్కరికి 45 సంవత్సరాల వయసు ఉండాలి.

4-8 సంవత్సరాల పిల్లలకు 100 సంవత్సరాల ఉమ్మడి వయసు లేదా ఒక్కరికి 50 సంవత్సరాల వయసు ఉండాలి.

8-18 సంవత్సరాల పిల్లలకు 110 సంవత్సరాల ఉమ్మడి వయసు లేదా ఒక్కరికి 55 సంవత్సరాల వయసు ఉండాలి.

అక్రమ దత్తతకు 3 సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ ఉండే శిక్ష విధిస్తారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి మెంబర్ విష్ణు, డీసీపీఓ రాంబాబు, ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేందర్, కాలేజీ ప్రిన్సిపాల్ ఇందిరా ఝాన్సి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు కోడూరు చెరువు లో ప్రత్యేక పూజలు నిర్వహించి, చేపలు విడిచారు. అనంతరం మత్స్యకారులకు చేపలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిశాయని, చెరువులన్నీ కూడా నిండుకుండలా ఉన్నాయని ఈరోజు విడిచే చేపలు మంచి రాబడి ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పి.వెంకటేష్ , జిల్లా మత్సకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రామచంద్రయ్య, పి నర్సింలు , విజయ్ కుమార్ , నాగన్న , లక్ష్మయ్య , చెన్నయ్య రామాంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, జె.గోపాల్, గోవింద్ యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వృత్తి చాలా పవిత్రమైనది

● టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడు

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** జర్నలిస్టు వృత్తి చాలా పవిత్రమైనదని దాన్ని కాపాడాల్సిన బాధ్యత విలేకరులుగా మనందరిపై ఉందని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనానికి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ.... రాష్టంలోని 119 నియోజకవర్గాల్లో యూనియిన్ బలంగా ఉందని, జర్నలిస్ట్ లను ఏకతాటిపై నడిపిస్తున్న మన నాయకులు ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ ప్రెసిడెంట్ విరహత్ అలీ, దేవులపల్లి అమర్, రాంనారాయణ, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ లకు యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వాలకు, రాజకీయాలకు అనుబంధంగా ఉండే జర్నలిస్ట్ యూనియన్ లకు మనుగడ ఉండదని, అవి కేవలం వారి ఉనికి కోసమే తప్పా జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయవని అన్నారు. ఒకవైపు జర్నలిస్ట్ ల హక్కుల కోసం పోరాటం చేస్తూ మరో వైపు మీడియా గౌరవం కాపాడుకునేందుకు టి యు డబ్ల్యూ జే (ఐజేయు) యూనియన్ కృషి చేస్తుందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న విలేకరులను జర్నలిస్ట్ లుగా గుర్తించడానికి, యాజమాన్యంతో పోరాడి 1999 లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలసి గ్రామీణ ప్రాంత జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డ్స్ తెపించిన ఘనత టి యు డబ్ల్యూ జే (ఐజేయు) యూనియన్ దే అన్నారు. ఒకప్పుడు విలేకరులు గ్రామాలకు వెళ్లితే చాలా





గౌరవం ఇచ్చే వాళ్లు, ఇప్పుడు అలాంటి పరిస్థితి కానరావటం లేదని, ఇలాంటి పరిస్థితి మార్పు రావాలని కోరారు. యూనియన్ మెంబెర్స్ అయినా జర్నలిస్ట్ లు ఎక్కడయినా వసూళ్లు లేదా బలవంతంగా ఎవరినైనా ఇబ్బందులు పెట్టిన, యూనియిన్ నుండి బహిష్కరణ చేయక తప్పదని, అలాంటి విలువలు లేని వాళ్లకు మన యూనియిన్ కఠినంగా చర్యలు తీసుకుంటుందన్నారు. జర్నలిస్ట్ పిల్లలకు ఉచిత విద్య, ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత అనేవి మన ముందున్న ప్రధాన డిమాండ్లు అని, వాటి సాధన కోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నో ఏండ్లు ఎదురు చూసిన హైదరాబాద్ జర్నలిస్ట్ లకు సీఎం రేవంత్ రెడ్డి ఇండ్ల స్థలాలు ఇచ్చారని మనకు కూడా రాబోయే రోజుల్లో మంచి జరుగుతదన్నారు. చిన్నంబావి మండలంలో పెండింగ్ లో ఉన్న విలేకరుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మధు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాములు,
టి యు డబ్ల్యూ జే (ఐజేయు) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, కొల్లాపూర్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు బాలస్వామి, కన్నయ్య , నాయకులు శ్రీనివాస్ రావు, పట్టాభి, కృష్ణయ్య, రామిరెడ్డి, వినోద్, పుల్లన్న, సురేష్ పాల్గొన్నారు.



## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** నారాయణపేట జిల్లా కేంద్రం లోని 4, 5 వార్డు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటి సర్వే ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, జిల్లా కేంద్రం లోని గాంధీ నగర్, మొనప్ప గుట్ట లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరు, నిర్ణీత ఫారంలో కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను పక్కాగా చేపట్టాలన్నారు. ఎలాంటి అనుమానం లేకుండా ప్రజలు సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఇండ్లను ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజించి, 150ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ ను, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించామన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సునీత, సూపెర్వాైజెర్ (టిపిఓ) కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భరోసా షీ టీం కేంద్రాల నూతన భవన ప్రారంభోత్సవం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయ అనుసారం తెలంగాణ పోలీస్ మహిళా విభాగం నేతృత్వంలో అన్ని జిల్లా కేంద్రాలలో భరోసా కేంద్రాలను విస్తరించాలనే నిబద్ధతతో ముందుకు సాగుతూ, తెలంగాణ రాష్ట్ర పోలీసు మహిళా భద్రతా విభాగం మంగళవారం నాడు భరోసా కేంద్రాలను ప్రారంభించింది. శిఖా గోయల్, ఐపిఎస్, డిజిపి మహిళా బద్రత విభాగం, రేమా రాజేశ్వరి, ఐపిఎస్, డి.ఐ.జి మహిళా బద్రత విభాగం మరియు అశోక్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మహిళా బద్రత విభాగం వారి ఆధ్వర్యంలో ఇట్టి భరోసా మరియు షీ టీం కేంద్రాలను నిరంతర పర్యవేక్షణలో నిర్వహిస్తారు. మహబూబ్ నగర్ పట్టణంలో మోనప్ప గుట్ట లో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నా రెడ్డి , స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, స్థానిక పార్లమెంటు సభ్యులు డి కె అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం నేతృత్వంలోని భరోసా కేంద్రాలు, మహిళలు మరియు పిల్లలపై నేరాల బాధితులకు అంకితమైన సింగిల్ విండో సపోర్ట్ సెంటర్‌ల ద్వారా సహాయం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న వ్యూహాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రాణాలతో బయటపడిన వారికి అందించే సేవలలో కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, పునరావాసం మరియు ఇతర అవసరమైన సేవలు అందుబాటులో ఉన్నాయి. భరోసా కేంద్రాల విస్తరణ బాధితుల కేంద్రీకృత సేవలను





మెరుగుపరచడం మరియు మహిళలు మరియు పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పోలీసుల యొక్క దృఢమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ప్రతి కేంద్రంలో సమగ్ర సహాయం కోసం ఒక మహిళా పోలీసు అధికారి మరియు వైద్య అధికారి ఉంటారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఇట్టి భరోసా కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన సత్వర న్యాయం సహాయం అందించడం జరుగుతుందని, తెలంగాణ పోలీసులు భరోసా కేంద్రాల పరిధిని విస్తరింపజేస్తున్నందున, చురుకైన చర్యల ద్వారా రాష్ట్రంలో మహిళలు మరియు పిల్లల భద్రతను పెంపొందించడానికి మహిళా భద్రతా విభాగం యొక్క అంకితభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో డీకే అరుణ, ఎంపీ, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, ఐఏఎస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డి సి ఆర్ బి డి.ఎస్.పి రమణా రెడ్డి, వర్టికల్ డి.ఎస్.పిసుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సర్వే లో టార్గెట్ పేరుతో ఉపాధ్యాయులను వేధించడం సరికాదు

● తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులను టార్గెట్ల పేరుతో ఒత్తిడికి గురి చేయవద్దని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య ,బోయినపల్లి ప్రసాదరావులు కోరారు. ఈ మేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు గౌతమ్ రెడ్డి కు వినతిపత్రం సమర్పించార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక తరగతుల బోధన గాడిలో పెడుదామని అనుకున్న ఉపాధ్యాయులకు సర్వే పేరుతో విధులు కేటాయించి,ఒక్కపూట మాత్రమే పాఠశాలలు నడపడం వల్ల అటు తల్లితండ్రుల నుండి ఒత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరొక వైపు ఉపాధ్యాయుల మెడపై కత్తి పెట్టి,టార్గెట్ లు విధిస్తూ,రోజుకు 20 నుండి 25 కుటుంబాల సర్వే చేయాలని ఒత్తిడి చేయడం,సెలవులు పెట్టొద్దని వేధింపులకు గురిచేయడం తగదని తపస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు పగటి పూట సుమారు 4 గం.లు సర్వే చేస్తే 10 నుండి 12 వరకు చేసే అవకాశం ఉందని (అది ప్రజలు సహకరిస్తేనే)అలాంటప్పుడు 20 నుండి 25 టార్గెట్ పెట్టడమంటే ఉపాధ్యాయులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టడమే అవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల రవాణ సదు-పాయం సరిగ్గా లేని గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయినిలు చాలా అవస్థలు పడాల్సి వస్తుందని, ఉన్నతాధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం కాకుండా, అవసరమైతే(ఎక్కువ కుటుంబాలు ఉన్న ఉపాధ్యాయులకు)సర్వే గడువును పొడిగించాలని తపస్ పక్షాన విజ్ఞప్తి చేశారు.

# కుల గణనకు సహకరించండి

● బీసీ సమాజ్ నిర్వహించిన బీసీ సదస్సులో ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి.చిరంజీవులు

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అప్పుడే బీసీల లెక్కలు తెలుతాయని, అప్పుడే మనం ఎంతో మన వాటా అంత అడిగేందుకు అవకాశం ఉంటుందని బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవిలు ప్రసంగించారు..
బీసీలు చైతన్యవంతం కావాలని, ఎన్నో ఏళ్లుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నామని ఇప్పుడు పరిస్థితులు బీసీ వాదానికి అనుకూలంగా ఉన్నాయని, ఐక్యమత్యంతో పోరాడి అధికారాన్ని సాధించుకోవాలని చిరంజీవులు అన్నారు.. ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు రాజ్యాధికారమే దోహదపడుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ పేరుతో నాలుగు శాతం లేని వాళ్ళు 10% రిజర్వేషన్ పొందుతున్నారని ఎస్సీ, ఎస్టీలకు వాళ్ళ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇస్తున్నారని, కానీ బీసీలకు మాత్రం 27% అమలు చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన సామాజిక తెలంగాణకు ఇంకా దూరంగానే ఉన్నామని, బీసీలలో నాయకత్వ లక్షణాలున్న లీడర్లు పుట్టుకొస్తున్నారని, భవిష్యత్తులో అధికార దిశగా అడుగులు వేయాలని చిరంజీవులు కోరారు. బీసీ వాదం తెలంగాణలో చాప కింద నీరులా ప్రవహిస్తుందని రాబోవు రెండు మూడు సంవత్సరాలలో తెలంగాణలో బీసీ వాదం కింద పలు బీసీ పార్టీలు వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. గతంలో బీసీలలో కొంత నాయకత్వ లోపాలు ఉండేవని ఇప్పుడు కొత్తతరం యువ నాయకత్వం ముందుకొస్తుందని భవిష్యత్తులో బీసీలదే అధికారమన్నారు. తెలంగాణలో అన్ని వాదాలు ఉన్నాయని కానీ బీసీ వాదం మాత్రం లేదని ప్రసంగిస్తూ 134 కులాలతో బీసీ సమూహం ఉంది కాబట్టి మనమందరం ఒకటే కులం అని అది బీసీ కులం అని అన్నారు. బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ మాట్లాడుతూ బీసీలందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరు బిసి భావజాల వ్యాప్తినీ సమాజంలోకి తీసుకెళ్లాలన్నారు. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో బీసీలు చాలా అన్యాయానికి గురవుతున్నారని, భవిష్యత్తులో బీసీలు అధికార దిశగా అడుగులు వేయాలని అప్పుడే ఉన్నత ఉద్యోగాల్లో సరియైన న్యాయం



దక్కుతుందని, వడ్డించేవాడు ఉంటే ఎక్కడ ఉన్న న్యాయం జరుగుతుందని బీసీ సదస్సు కి ప్రత్యేక అతిథి గా వచ్చిన రవికుమార్ ప్రజాపతి అన్నారు. సభాధ్యక్షులు బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ బీసీలు ప్రశ్నిస్తే ,మాట్లాడితే అవి తిట్లుగా భావిస్తున్నారని, భవిష్యత్తులో వచ్చేది బీసీల రాజ్యమే అని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీసీ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, స్వాతంత్ర సమరయోధుడు వకీల్ భీమయ్య, సీనియర్ న్యాయవాది బెక్కం జనార్ధన్, లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, శివాని, శివలీల, బాలమని, సుకుమార్ , వేణు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కాలనీ విద్యుదీకరణ పనులకు రూ.5 లక్షలు మంజూరు చేసిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

**వారధి న్యూస్, మహబూబాబాద్ జిల్లా :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వ పాలనా కాలంలో 58 మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది, కానీ కాలనీలో విద్యుదీకరణ పనులు జరగకపోవడంతో జర్నలిస్ట్ లు ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయమై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు వివరించిన జర్నలిస్ట్ లు ఆమెకు వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్ట్ ల విజ్ఞప్తి పై తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తన నిధులు నుండి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని, భవిష్యత్ అవసరాలను బట్టి మళ్ళీ కూడా సహాయం చేస్తానని మాట ఇచ్చారు. జర్నలిస్ట్ ల విజ్ఞప్తి ని పరిశీలించి రూ.5లక్షల నిధులు విడుదల చేసిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్ కు జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు
చిర్రగోని ఉదయధీర్, ప్రధానకార్యదర్శి జిల్లెలమూడి మురళీమోహన్, కోశాధికారి జంపాల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో :** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యావత్ మాల్ నియోజకవర్గంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల సాహెబ్ మగ్లేకర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిమహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు యావత్మ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రిటైర్డ్ యూనియన్ సంఘాల నాయకులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.వంశీ కృష్ణ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నవంబర్ 20న జరిగే పోలింగ్ రోజున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల సహాయ కి హస్తం గుర్తు పైన ఓటు వేసి గెలిపించగలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యావత్ మాల్ నియోజకవర్గ ఏఐసిసి పరిశీలకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపల్ నూతన కమిషనర్ గా గణేష్ బాబు

**వారధి న్యూస్, పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాలిటీ కమిషనర్ గా గణేష్ బాబు మంగళవారం పదవి బాధ్యతలను స్వీకరించారు చేపట్టారు. గతంలో ఉన్న కమిషనర్ ఏసీబీ పట్టుబడి పోవడంతో కొన్ని రోజులు మున్సిపాలిటీ కి కి కమిషనర్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న పడుతున్న సమయంలో గణేష్ బాబు పదవి బాధ్యతలను స్వీకరించారు.



## కురుమూర్తి స్వామి వారి హుండీ లెక్కింపు



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** చిన్నచింతకుంట పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి ప్రారంభమై ఉత్సవాలు కొనసాగుతున్నాయి మంగళవారం మొదటిసారిగా స్వామివారి ఉండి లెక్కింపగా 25.54.805రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో మధ-ుమేశ్వర్ రెడ్డి తెలిపారు స్వామి వారి ఉండి లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఉండే లెక్కింపు జరిగింది ధర్మకర్తల మండలి సభ్యులు ఏ భారతి నెల్లి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి బి శేఖర్ భాస్కర చారి నాగరాజు రాఘవేంద్ర కమలాకర్ రాము గోపాల్ చక్రవర్ధన్ రెడ్డి బాదం వెంకటేశ్వర్లు రాములు పూజారి వెంకటయ్య వెంకటేశ్వర్ రెడ్డి సత్యనారాయణ అనంత విజయ్ సిబ్బంది సేవాసమితి భక్తులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి ఆటల పోటీలు ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

- రూ.3 కోట్ల తో ఆడిటోరియం ఏర్పాటుకు కృషి చేస్తా
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ నియోజక కేంద్రంలో ఈనెల 27, 28, 29వ తేదీలలో నిర్వహించబోయే ఆర్ ఐ డి ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం కొల్లాపూర్ మినీ స్టేడియంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ఆటల పోటీలను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... త్వరలోనే కొల్లాపూర్ నియోజక కేంద్రంలో రూ. 3 కోట్లతో ఆడిటోరియం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్ఐడి ఉన్నత పాఠశాల, కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించబోయే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి కొల్లాపూర్ పూర్వ విద్యార్థులు హాజరవుతారని వారోత్సవాలను ఘనంగా నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సాధించాలని అప్పుడే పుట్టిన గడ్డకు పేరు ప్రఖ్యాతలు సాధించ పెట్టవచ్చని జూపల్లి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రాథమిక పాఠశాల నుంచి డిగ్రీ కళాశాల వరకు మినీ స్టేడియంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ఆటల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ డి పూర్వ విద్యార్థుల వారోత్సవాల కమిటీ అధ్యక్షులు డాక్టర్ సాయి ప్రసాద్, రిటైర్డ్ డిఆర్ఓ కటికనేని మధుసూదన్ రావు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ దివాకర్ రావు, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య , ఎంఈఓ ఇమ్మానియేల్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆహార హక్కుకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

- ఆహార భద్రత హక్కును హరిస్తే సహించం
- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ఫిర్యాదు బాక్సును పెట్టాలి
- జిల్లాలో కలెక్టర్ పనితీరు బాగుంది
- తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** జాతీయ ఆహార భద్రత చట్టం 2013, అమలు పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఆహార కమిషన్ సభ్యులు ,ఓరుగంటి ఆనంద్,రంగినేని శారద, బుక్య జ్యోతి మరియు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ బాదా వత్ సంతోష్, తోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, తొలుత పౌర సరఫరాలు, ఐసిడిఎస్, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజన పథకం, వైద్యశాఖ తదితర శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, అంగన్వాడీ కార్యకర్తలతో ఆహార భద్రతలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , కమీషన్ సభ్యులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా కమీషన్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పర్యవేక్షిస్తుందన్నారు. అందులో భాగంగానే నేడు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి వెల్దండ మండలాల్లో కమిషన్ సభ్యులతో కలిసి అంగన్వాడీలు, వసతి గృహాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధించి తనిఖీలు నిర్వహించానన్నారు. జిల్లాలో నేడు నిర్వహించిన తనిఖీలు సంతృప్తిని ఇచ్చాయన్నారు. కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్యాశాఖ, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజనం పథకం పై తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఫోర్టి ఫైడ్ బియ్యంపై జిల్లాలోని వసతి గృహలలోను, అంగన్వాడీ కేంద్రాలలోను అవగాహన ఉండడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రతి రేషన్ దుకాణానికి బోర్డు, ఫిర్యాదుల పెట్టే, డీలరు అధి కారుల పేరు ఫోన్ నెంబరు తదితర వివరాలు కచ్చితంగా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు పాలు, గుడ్లక సరఫరాకు సంబంధించి ఇండెంట్ సరిపడా ఇవ్వాలని అన్నారు. పోషకాహార పంపిణీలో అంతరాయం రాకుం డా చర్యలు తీసుకోవాలని శిశు సంక్షేమ శాఖ అధికారు లను ఆదేశించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం -2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. వెల్దండ మండలంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ నందు వసతులు, మూత్రశాలలు లేదని ఫుడ్ కమీషన్ చైర్మన్ దృష్టికి రావడం పట్ల అక్కడి పరిస్థితులను వెంటనే పరిశీలించి నివేధికను సమర్పించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెల్దండ తాహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప లుచోట్ల అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, పాఠశా లలు, గురుకులాలు సందర్శించామని తెలిపారు.

## గ్రూప్ -3 పరీక్ష సజావుగా నిర్వహించాలి

- జిల్లాలో 33 సెంటర్లలో 9478 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో శిక్షణ తరగతులను నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష కోసం నాగర్ కర్నూల్ జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు, బిజినపల్లి, తెలకపల్లి మండల కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 33 సెంటర్లలో 9478 మంది అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. నవంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీ పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు హిస్టరీ-పాలిటి - సోసైటి పేపర్-2, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు ఎకానమీ డెవలప్ మెంట్ పేపర్ -3 పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయానికి అరగంట ముందే పరీక్ష కేంద్రం గేటు మూసి వేస్తారని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోని అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారు, వెండి అనుమతి లేదన్నారు. సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఉ ందన్నారు.
కంటి చూపు లేని వారికి టీజీపీఎస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రైబ్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి రామేశ్వర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వారధి న్యూస్ వీపనగండ్ల :** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తరుగు పేరుతో రైతులను వేధిస్తే అధికారులతో పాటు మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండాలని వారు సూచించారు అదేవిధంగా రైతులు ధాన్యానికి సంబంధించిన రసీదు తీసుకున్న తర్వాతనే ధాన్యాన్ని అప్పగించాలని అన్నారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, ఐకెపి గ్రామ అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ, దయ్యపుఎల్లమ్మ, వనపర్తి జిల్లా ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి,బాల్రెడ్డి,
చక్ర వెంకటేష్,మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, చిన్నారెడ్డి, రామిరెడ్డి,గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, రవీందర్ రెడ్డి,గోపి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## కుటుంబ సర్వేలో దివ్యంగులకు ప్రత్యేక కోడ్‌ను ఏర్పాటు చేయాలి

- ఆర్డీవోకు వినతి పత్రం అందజేత

**వారధి న్యూస్, షాద్ నగర్:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు సేకరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేస్తుంది. ఈ విషయాన్ని షాద్‌నగర్ ఆర్డీవో సరిత జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. 2016 లో వచ్చిన వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 21 రకాల వైకాల్యాలను గుర్తించటం జరిగింది, కానీ సర్వే పత్రంలోని 13వ నెంబర్ కలామ్‌లో కోడ్‌లు పూర్తి స్థాయిలో లేవు. 21 రకాలు కలిగిన వైకల్యానికి ప్రత్యేకంగా కోడ్‌ను కేటాయించి, ఈ సర్వేలో వివరాలు సమగ్రంగా నమోదు చేయడం అవశ్యకమని వివిధ నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్ కార్యదర్శి అబ్బే సంతోష డివిజన్ కమిటీ సభ్యులు మంగలి మల్లేష్ గౌసియ పి.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## అడవి జంతువు అలుగును విక్రయిస్తూ పట్టుబడ్డ మూఠ సభ్యుల అరెస్ట్

- 11 మందికి రిమాండ్
- పరారీలో ఇద్దరు నిందితులు
- మీడియాకు వివరాలను వెల్లడించిన డిఎఫ్ఓ రోహిత్ గోపిడి

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ :** అమ్రాబాద్ నల్లమల్ల అటవీ ప్రాంతం మద్దిమడుగు రేంజ్ పరిధిలో అడవి జంతువు అలుగును పట్టి విక్రయిస్తూన్న ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎఫ్ఓ రోహిత్ గోపిడి తెలిపారు మంగళవారం మన్ననూరు శాఖ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10 న మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారంతో అటవీశాఖ సిబ్బంది అచ్చంపేట మండలం హాజీపూర్ సమీప బుడ్డ తండా గ్రామ శివారులో అలుగు (వాలుగా) విక్రయిస్తున్నారు అనే సమాచారం అందిన వెంటటే తమ అటవీ సిబ్బంది సమీప ప్రాంతాన్ని చేరుకొని చూడగా ఆ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు అనుమాన స్థితిలో కనిపించారని వారిని విచారించగా వారి వద్ద బ్రతికి ఉన్న వాలుగా కనిపించిందని సిబ్బంది వారిని పట్టుకుని ఎక్కడి నుంచి తెచ్చినారు అని విచారించగా పదర మండలం మద్దిమడుగు అటవీ ప్రాంతం నుండి తీసుకొచ్చినట్లు తెలిపిరని వారిని మద్దిమడుగు నుంచి తీసుకొచ్చి హైదరాబాదుకు వారికి అమ్ముతున్నామని తెలిపారని అది చూసిన ఆటో సిబ్బంది వారిని పట్టుకుని విచారించగా అందులో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో హరి శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ సత్యాగ్రహులను సమరయోధులుగా గుర్తించాలి



- **భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ .రాజు**

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన సత్యాగ్రహులను స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించాలని కోరుతూ మంగళవారం భారత సురక్ష సమితి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్.రాజు మాట్లాడుతూ నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం దేశంలో ఎమర్జెన్సీ ని విధించి పౌర హక్కులను కాలరాసిందన్నారు. ఎంతోమంది ప్రతిపక్ష నాయకులను,మేధావులను, యువకులను, కవులు,కళాకారులు, జర్నలిస్టులను జైల్లో నిర్బంధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఎంతో మంది యువకులు పోరాడి విజయం సాధించారని తెలిపారు.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పొచమల్లు,ఎం.డి ఖుర్షీద్ భాయ్,రాజేశ్వర్ రావు,గొల్లపల్లి సత్యనారాయన గౌడ్, నరెందుల శ్రీనివాస్, అంజన్న ,సిరిపురం గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- **తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ..**

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** ఉద్యోగ విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇతర ఉద్యోగుల మీద కొందరు రైతుల పేరిట జరిపిన దాడిని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి మామిడి రమేష్ మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని అన్నారు. దాడి చేసిన వారిపై ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన కోరారు. చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. సహా అధ్యక్షులు కందుకూరి రవి బాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ వంతు కృషి చేస్తారని అన్నారు.అదేవిధంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం శాసనం చేస్తే అధికారులు వాటిని అమలు పరుస్తారని, ఇందులో ఎవరికి వ్యక్తిగతమైన అభిప్రాయాలు ఉండవని తెలిపారు.ప్రభుత్వ అధికారులు,సిబ్బందిపై దాడి చేయడం అమానుషంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకూడదని, దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి,జి.ఎస్.ఆర్.విజేందర్, కార్యవర్గ సభ్యులు గొడిసెల అశోక్ రాజ్, లక్కం ఆదిత్య లు పాల్గొన్నారు.



## 24, 25 తేదీలలో జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- **జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు**

వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో: బల్మూరు మండలం లోని నర్సాయిపల్లి గ్రామంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి ఈనెల 24 25 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని 3వ జిల్లా మహాసభలు అచ్చంపేట పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభకు చాలా ప్రాధాన్యతో కూడుకున్నదని నల్లమల్ల ప్రాంతంలోని అనేకమంది సిపిఎం పార్టీలో పని చేస్తూ అమలు చేయాలని వారి త్యాగం మామూలుది కాదని వారి ఆశయాలు కోసం ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం బలమైన కృషి చేయాల్సిన అవసరం ఉందని అట్లాంటి మహాసభలను ఈ తాలుకలోని ప్రతి గ్రామంలో సిపిఎం పార్టీ నినాదం మహాసభల ప్రాధాన్యత ఊరూరా తీసుకువెళ్లేందుకు కార్యకర్తలు బాగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ జిల్లా నాయకులు మల్లేష్ బల్మూరు లింగాల ఏరియా కార్యదర్శి శంకర్ నాయక్ నాగరాజు బాలు రాయుడు లక్ష్మణ్ సర్యా బలరాం రూప్ సింగ్ రాజు శీను శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట హత్య నిందితుల అరెస్ట్

- **రిమాండ్ కి తరలింపు**
- **మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**వారధి న్యూస్ :** మెదక్ బ్యూరో : చిన్న శంకరంపేట గ్రామంలో జరిగిన హత్యల నిందితుల అరెస్ట్ రిమాండ్ కి తరలిస్తున్నట్లు జిల్లా ఎస్.పి. .ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో తెలిపారు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి..ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి గత కొన్ని రోజుల క్రితం చిన్న శంకరంపేట గ్రామంలో జరిగిన హత్యల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తేదీ 24.10.2024 నాడు మరియు 03.11.2024 నాడు చిన్న శంకరంపేటలో జరిగిన గుర్తు తెలియని వ్యక్తుల హత్య మరియు దహనం కేసులలో తూప్రాన్ డి.ఎస్.పి శ్రీ.ఎస్. వెంకట్ రెడ్డి, రామాయంపేట సి.ఐ, శ్రీ.ఆశం వెంకట్ రాజా గౌడ్, శంకరంపేట-ఆర్ ఎస్.ఐ, శ్రీ.ఎ.నారాయణ గారు, రామాయంపేట ఎస్.ఐ, శ్రీ.ఆర్. బాలరాజు గార్లను మరియు క్లూస్ టీం, సిసిఎస్ టీంలను 3 ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడాని నియమించడం జరిగింది వారి ఆద్వర్యంలో విచారణ ప్రారంబించి ఈ రోజు ఉదయం శంకరంపేట పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పట్టుకుని పంచుల సమక్షంలో విచారించగ తాను తన నేరాలను ఒప్పుకుంటూ తన పేరు ఓట్టే%శీ% మల్లేశం ఏ గొల్ల మల్లేశం అని తెలిపినాడు. నేరస్థుడు 2013 సం.రంలో శంకరంపేట-ఆర్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన హత్య కేసులో 10 సం. రాలు జైలు శిక్ష పడగ 2017 సం.లో జైలు నుండి విడుదల అయ్యాడు ఆ తర్వాత 2017 సం.లో సెంట్రల్ జైలులో అసిస్టెంట్ గా పని చేస్తున్న ఒకరిని వేదించగా వారు అతని పై దరఖాస్తు ఇవ్వగా కుషాయిగూడ పోలీస్ వారు చేసి వేదింపుల మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకి పంపినారు ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకున్న నేరస్థుడు 2019 సం.లో కీసర పోలీస్ స్టేషన్ పరిది నేతాజీనగర్ లోని వారి ఇంట్లోకి ప్రవేశించి వారి ఇంటి ముందర వరండాలో ఉన్న ఒక వాషింగ్ మిషన్ మరియు ఇంటి మెయిన్ డోర్ కొన్ని వస్తువులు తగలబెట్టినాడు ఇట్టి కేసుని విచారించిన కీసర పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితుడు ఓట్టే%శీ% మల్లేశం ఏ గొల్ల మల్లేశం ను పట్టుకుని జైలు పంపినారు. అట్టి కేసులో జైలుకు వెళ్ళి 2022 సం.లో జైలు నుండి విడుదలైన తర్వాత కాచిగూడ నుండి నిజామాబాద్ వెళ్ళే రైల్ లల్లో అటు ఇటు తిరుగుతూ దొంగతనాలు చేస్తూ రైల్వే ప్లాట్ఫార్మ్ ల పై నివసిస్తూ ఉండేవాడు. నిందితుడు ఓట్టేమల్లేశం ఏ గొల్ల మల్లేశం రైళ్లల్లో మరియు ప్లాట్ఫార్మ్ లపై ఒంటరిగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని నేరాలు చేస్తుంటాడు. నిందితుడు ఒంటరిగా ఉన్న వాళ్ళను పరిచయం చేసుకొని వారితో స్నేహం చేసి వారికి మద్యం తాగించి



ఆకారణంగా హత్యలు చేస్తుంటాడు. ఇలా హత్యలు చేసి వారి వద్ద ఉన్న వస్తువులను తన అన్న ఓట్టే రమేష్ ఏ గొల్ల రమేష్, ఇచ్చేవాడు. ఈ క్రమంలో తేదీ 22.10.2024 నాడు నిందితుడు ఓట్టే%శీ% మల్లేశం ఏ గొల్ల మల్లేశం నిజామాబాద్ లో గల లేబర్ అడ్డ వద్ద నవీన్, అనే వ్యక్తిని పరిచయం చేసుకొని అతన్ని రైల్లో మీర్జాపల్లి రైల్వే స్టేషన్ కు తీసుకొచ్చి, అక్కడి నుండి చిన్న శంకరంపేట లోని వైన్స్ కు తీసుకొచ్చి అక్కడ అతనికి మద్యం తాగించి చిన్న శంకరంపేటలో గల ప్రభుత్వ హాస్పిటల్ (%ూఎజ%) వెనుక వైపు గల కారిడార్ వద్దకు తీసుకొచ్చి బండ రాయితో కొట్టి చంపి కాల్చివేసినాడు. ఆ తర్వాత తేదీ 03.11.2024 నాడు నిందితుడు ఓట్టే%శీ% మల్లేశం ఏ గొల్ల మల్లేశం

ఇందలవాయి రైల్వే స్టేషన్ ప్లాట్ఫార్మ్ పై కొమ్రే స్వామి అను వ్యక్తిని పరిచయం చేసుకొని అతన్ని రైల్లో మీర్జాపల్లి రైల్వే స్టేషన్ కు తీసుకొచ్చి, అక్కడి నుండి చిన్నశంకరంపేటలో గల వైన్స్ కు తీసుకొచ్చి అక్కడ అతనికి మద్యం తాగించి అక్కడి నుండి కొమ్రే స్వామిని చిన్న శంకరంపేటలోని పద్మనాభ స్వామి గుట్ట వద్ద గల బస్ షెల్టర్ కు తీసుకొచ్చి అక్కడ బండ రాయితో కొట్టి చంపి కాల్చివేసినాడు. ఈ రోజు ఇట్టి కేసులోని నిందితుల ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నాము అని తెలిపినారు.

## పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 17,18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై డిపార్ట్మెంటల్ అధికారులు,జాయింట్ రూట్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటిఫికేషన్ అధికారులు,పోలీస్ నోడల్ అధికారులు, రీజియనల్ కో ఆర్డినేటర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీ,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ,పాలిటీ అండ్ సొసైటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉదయం పరీక్షకు ఉదయం 9.30 గంటలకు,మధ్యాహ్నం పరీక్షకు మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ లు మూసి వేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 18 న పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.



పరీక్షా కేంద్రం గేట్ లు ఉదయం 9.30 గంటలకు మూసి వేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం లోకి అభ్యర్థులు మొబైల్ ఫోన్ లు,ట్యాబ్లెట్ లు,పెన్ డ్రైవ్ లు, బ్లూ టూత్ డివైస్ లు,రిస్ట్ వాచ్ క్యాలుకు లెటర్ లు, లాగ్ టేబిల్ లు, వ్యాలేట్ లు, లూజ్ షీట్ లు, పర్స్ లు,నాట్స్,రికార్డింగ్ పరికరాలు తీసుకు వెళ్ళ రాదని తెలిపారు. జిల్లాలో మహబూబ్ నగర్,దేవరకద్ర లో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వహణకు ఇద్దరు రీజియనల్ కో ఆర్డినేటర్ లను నియమించినట్లు,రీజియనల్ కో ఆర్డినేటర్ -1 ఐదు రూట్ లు,25 సెంటర్ లు, రీజియనల్ కో ఆర్డినేటర్ -2 ఐదు రూట్ లు 27 సెంటర్ లు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. 52 మంది డిపార్టుమెంటల్ అధికారులు,10 మంది జాయింట్ రూట్ అధికారులు,10 ఫ్లయింగ్ స్క్వాడ్ లు,224 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు,పోలీస్ నోడల్ అధికారులు ఇద్దరిని నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలు గా గుర్తించిన విద్యా సంస్థలకు ప్రభుత్వం ఈ నెల 17,18 తేదీల్లో సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి అభ్యర్థి బయో మెట్రిక్ హాజరు క్యాప్చర్ చేయాలని అన్నారు. .

ఐడెంటిపి కేషన్ అధికారులు మెయిన్ గేట్ వద్ద హాల్ టికెట్ లు చెక్ చేసి అభ్యర్థులను మాత్రమే లోపలికి పంపించాలని తెలిపారు.హాల్ టికెట్ పై తాజా గా అంటించిన ఫోటో ఉందా చెక్ చేయాలని అన్నారు.ఐడెంటిపి కేషన్ అధికారులు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు,పాస్ పోర్ట్,పాన్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ హాల్ టికెట్ పై ఉన్న ఫోటో ఒకరే అని నిర్ధరించాలని అన్నారు. డి.అర్. ఓ కె.వి.వి రవి కుమార్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో రెవెన్యూ టీఎన్జీవోస్ టీజీఓవోస్ ఉద్యోగుల నిరసన

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో రెవెన్యూ, టీఎన్జీవోస్ ఉద్యోగులు, అధికారులు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతకాలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల సభ్యులు మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో



భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లందర్నీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు. దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరసన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, అందరూ ఆర్డీవోలు, తహసిల్దార్లు టీజీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి ఖాజా మైనుద్దీన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న కిష్టన్న, టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ భావల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెనిమిల్లలో అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**వారధి న్యూస్, పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాలిటీ లోని చెలిమిళ్ళ, కృష్ణారెడ్డిపేట లో దూపం పెద్దయ్య అనే వ్యక్తి అనుమాన స్థితిలో ఉరివేసుకొని మరణించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పెబ్బేరు మున్సిపాలిటీ చెనిమిళ్ళకు చెందిన ధూపం పెద్దయ్య కుటుంబ కలహాలతో సోమవారం రాత్రి ఇంటిలో వేసుకొని చనిపోవడంతో మృతుని చిన్నాన కొడుకు వరుసకు తమ్ముడైన ధూపం సర్వేష్ ఫిర్యాదుతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి కి తరలించినట్లు తెలిపారు. రూపం సర్వీస్ తెలిపిన సమాచారం ధూపం పెద్దయ్య భార్య లక్ష్మీ దేవమ్మ, ఐదు మంది సంతానం తో సంసార జీవితం గడుస్తున్న సమయంలొ కుటుంబ కలహాలు ఉండడం ద్వారా సోమవారం ఇండ్లలో భార్య పిల్లల మధ్య గొడవలు జరిగిందనీ రాత్రి సమయంలో అతని సొంతింటిలోని ఉరి వేసుకొని చనిపోవడం పలు అనుమానాలు ఉన్నట్లు ధూపం



సర్వేష్ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.



## ఉపాధ్యాయులకు స్వేచ్ఛగా సర్వే పూర్తి చేయనివ్వాలి

- **టీపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి**

**వారధి న్యూస్,మహబూబాబాద్ జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలను సేకరిస్తున్న ఉపాధ్యాయులకు ఏటువంటి షరతులు విధించకుండా స్వేచ్ఛగా సర్వే ను. పూర్తిచేసేవిధంగా ఉండాలని 100కుటుంబాల కు పైన ఉన్న యెడల అదనపు ఎన్యుమారెటర్ ను నియమించాలని టీపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో చిన్న గూడూరు ఎంపీడీవో రామారావుకి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు జి వెంకట్రాం నర్సయ్య,ప్రధాన కార్యదర్శి కె వెంకటేశ్వర్లు,నాయకులు జె వెంకన్న,సుగుణాకర్,తది తరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఏది?

**మొదటి పేజీ తరువాయి**

వ్యవసాయ శాఖ అధికారులు సాగు అంచనా సైతం ఖరారు చేశారు. కానీ పెట్టుబడి సహాయానికి సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వానకాలం సీజన్లో ఎలాగూ ఇవ్వలేదు. కనీసం ఈ యాసంగికైనా పెట్టుబడి సాయం అందుతుందా..? అంటూ రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



### కటాఫ్ పేరుతో జాప్యం...

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు పథకం అన్ని వర్గాల రైతులతో పాటు ఎంత భూమి ఉన్నా పెట్టుబడి సాయం అందించింది. కాగా అప్పట్లోనే ఈ రైతు బంధు పథకం పై చిన్నకారు రైతుల నుంచి విమర్శలు వచ్చాయి. పెట్టుబడి సాయం కేవలం నిరుపేద రైతులకే అందిచాలని వందల ఎకరాల భూములు ఉన్న బడారైతులకు కోట్ల రూపాయల సాయం ఎందుకు ఇవ్వాలంటూ వ్యతిరేక వచ్చింది. దీంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అప్పట్లో రైతు బంధు సాయం పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం బడారైతులకు చెల్లించడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అంతేకాకుండా పంట పొలాలకు ఇవ్వాల్సీన రైతు బంధు సాయాన్ని అడ్డదిడ్డంగా రాళ్ల గుట్టలకు, పనికి రాని పడావు భూములకు , ఇదివరకే అమ్ముకొని ఇండ్లు, బిల్డింగ్ లు కట్టిన స్థలాలకు సైతం మంజూరు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. దీంతో అసలైన నిరుపేద సన్నకారు రైతులకే పెట్టుబడి సాయాన్ని అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా సాయాన్ని కేవలం ఐదు ఎకరాల నుంచి పది ఎకరాల సాగు భూములకే అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. కాని ఇప్పటికే ఈ కటాఫ్ ఎంత అనేది నిర్ణయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం జాప్యం చేస్తుండడాన్ని రైతులు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కటాఫ్ నిర్ణయించి రైతు భరోసా సాయాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు.

### గందరగోళంగా రుణమాఫీ

జిల్లాలో రుణమాఫీ గందరగోళంగా మారింది. ఏ ప్రతిపాదికన రుణమాఫీ ఇచ్చారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అన్నారు. కానీ లేనిపోని సాకులు చూపుతూ అనేకమంది రైతుల కు మాఫీ చేయలేదు.తెల్ల రేషన్ కార్డు లేని వారికి అధికారులు కుటుంబ నిర్ధారణ చేశారు కానీ ఇప్పటికీ వారి ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేయలేదు. అలాగే కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు సైతం మాఫీ చేసిన ప్రభుత్వం మరికొంతమందికి చేయలేదు. అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగి తల్లిదండ్రులకు సైతం రుణమాఫీ కాలేదు. ఇదేంటని అధికారులను ప్రశ్నిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదనిచెబుతున్నారు.బ్యాంకర్ల నుంచి ప్రభుత్వం నేరుగా డేటా తీసుకుందన్నారు అలాగే రైతు భరోసా సైతం ఏ ప్రతిపాదికన ఇస్తారనేది స్పష్టత ఇవ్వలేదు.

# బజారుభాషపై తిరగబడాల్సిందే !

రాజకీయ నాయకులు ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలు షితం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుండా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ,వీడూ..లుచ్చా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తునారు. హద్దూపద్దూ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణ సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్దిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే..అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్చనీచాలు మరచి మహిళలను దారుణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో పోలీసులు కేసులు పెట్టి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది.



దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ధ ప్రచరాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపేస్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లాగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసీపీ సోషల్ మీడియా సైకోల తీగలాగుతున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరు లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీందర్‌రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇవన్నీ ప్రస్తుతం కనిపిస్తున్న కేసులు. ఇక విదేశాల నుంచి తెలంగాణ నేతలపై పోస్టులు పెడుతున్న సంఘటనలు ఉన్నాయి. వీరిని కూడా బోనెక్కిస్తే తప్ప మార్గం లేదు. బజారు భాషను వాడినా, సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి రాగలదు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని గౌతమ హైస్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్స్, లైబ్రరీ, మ్యూజిక్, కంప్యూటర్ ల్యాబ్, ఆన్ లైన్ స్టూడియో లను చైర్ పర్సన్ ప్రారంభించారు. పాఠశాలకు వచ్చిన చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,చిన్నారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గేమ్స్, లైబ్రరీ,మ్యూజిక్, కంప్యూటర్ ల్యాబ్, ఆన్ లైన్ స్టూడియో లను సద్వినియోగం చేసుకుంటూ చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు.విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా విద్య లో అభివృద్ధి చెందుతారన్నారు.విద్యార్థులు విద్యాతో పాటు, క్రీడ నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. పాఠశాలలో క్రీడ సామాగ్రి ని మున్సిపల్ చైర్ పర్సన్ పరిశీలించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెండో వార్డ్ కౌన్సిలర్ లత-జగన్,పాఠశాల నిర్వహకులు కంది కైలాసం,అన్నపూర్ణ ,పాఠశాల అధ్యాపక బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.














# దీర్ఘాయువుగా జీవించాలంటే మంచి నిద్ర తప్పనిసరి



ఆరోగ్యంగా, దీర్ఘకాలం జీవించడానికి రాత్రిపూట మంచి నిద్ర పొందడం చాలా ముఖ్యమని చైనీస్ పరిశోధకులు ఒక పరిశోధనలో కనుగొన్నారు. మధుమేహం, క్యాన్సర్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి, గుండె జబ్బులు, పక్షవాతం, మానసిక ఆరోగ్యం, శారీరక వైకల్యం వంటి ప్రధాన దీర్ఘకాలిక వ్యాధులు లేకపోవడం 'విజయవంతమైన వృద్ధాప్యం' అని చైనాలోని వెన్‌జౌ మెడికల్ యూనివర్సిటీ బృందం నిర్వచించింది. స్థిరమైన, తగినంత నిద్ర వ్యవధిని నిర్వహించడం ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదికలో మధ్య వయస్కులు అలాగే వృద్ధులలో నిద్ర వ్యవధిలో వచ్చే మార్పులను పర్యవేక్షించి కీలకమైన ప్రాముఖ్యతను కనుగొన్నట్లు బృందం పేర్కొంది. పరిశోధనలో, బృందం 2011లో పెద్ద దీర్ఘకాలిక వ్యాధుల నుండి విముక్తి పొందిన, 2020 నాటికి 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 3,306 మంది ఈ పరిశోధనలో పాల్గొన్నరిని విశ్లేషించింది. బృందం 2011, 2013, 2015లో మొత్తం రోజువారీ నిద్ర వేళలను లెక్కించడానికి రాత్రిపూట నిద్ర, పగటి నిద్రలను మిళితం చేసింది.

ఈ పరిశోధనలలో ఐదు వేర్వేరు నిద్ర వ్యవధులను పరిశోధకులు గుర్తించారు. పెరిగిన, తక్కువ స్థిరమైన నిద్ర కలిగిన వ్యక్తులు విజయవంతమైన వృద్ధాప్య అవకాశాలను గణనీయంగా తక్కువగా చూపించారు. మొత్తంమీద 2020 నాటికి 13.8 శాతం మంది మాత్రమే విజయవంతమైన వృద్ధాప్య నిర్వచనాన్ని అందుకోగలిగారు. క్రమం తప్పకుండా ఎక్కువ లేదా తక్కువ నిద్రపోవడం విజయవంతమైన వృద్ధాప్యానికి ఆటంకం కలిగిస్తుందని బృందం కనుగొంది. ఎందుకంటే ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. స్థిరమైన, తగినంత నిద్ర వ్యవధిని నిర్వహించడం ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

# కాల్షియంకు కేరాఫ్ అడ్రెస్ రాగులు..



ప్రాంతాలను బట్టి రాగులని ఫింగర్ మిల్లెట్, నాగ్లీ, నాచ్ని, మదువా ఇలా వివిధ పేర్లతో పిలిచినా అవి ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో. రాగులు పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థం. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన ఎముక బలం, అనేక విటమిన్లను అందిస్తుంది. ఈ పురాతన ధాన్యం ప్రతి ఒక్కరి ఆహారంలో చేర్చుకుంటే పోషణకు శక్తి కేంద్రంగా ఉంటాయి. రాగులు ముఖ్య ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి ఎముకల బలాన్ని ప్రోత్సహించే సామర్థ్యం. దీనికి కారణం దాని అధిక కాల్షియం కంటెంట్. ఇది ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడానికి.. అలాగే బోలు ఎముకల వ్యాధి వంటి పరిస్థితులను నివారించడానికి అవసరం. మీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం వల్ల మీరు ఈ కీలకమైన పోషకాలను తగినంత మొత్తంలో పొందుతారు. కాల్షియంతో పాటు ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలకు ఇవి మంచి మూలం. రోగనిరోధక వ్యవస్థ మద్దతు, శక్తి ఉత్పత్తి, రక్త కణాల పెరుగుదలతో సహా వివిధ శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇంకా రాగులు అనేది గ్లూటెన్ రహిత ధాన్యం. ఇది గ్లూటెన్ సున్నితత్వాలు లేదా ఉదరకుహర వ్యాధి ఉన్న వ్యక్తులకు అద్భుతమైన ఎంపిక. ఇది డైటరీ ఫైబర్ లో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. మీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం చాలా సులభం. మీరు రాగి గంజి లేదా జావా, రాగి మాల్ట్, రాగి దోశలు ఇలా అనేక వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి దీనిని ఉపయోగించవచ్చు. దీని తేలికపాటి రుచి, బహుముఖ ప్రయోజనాలు దీనిని ఏదైనా భోజనానికి గొప్ప అదనంగా చేస్తాయి. కాబట్టి వారంలో కనీసం 2 రోజులైనా రాగులతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకొనేందుకు ప్రయత్నం చేయండి.

# రోజూ పాలు తాగితే బరువు పెరుగుతారా?

ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉండాలని చాలా మంది పాలు తాగుతారు. పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తాగడం వల్ల కండరాలు, ఎముకలు బలంగా తయారవుతాయి.పాలను చిన్నప్పటి నుంచి తాగుతుంటారు. తల్లిదండ్రులు పిల్లలకు తప్పకుండా పాలను ఇస్తారు. ఇందులో కాల్షియం, ప్రొటీన్, విటమిన్ డి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. డైలీ పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి



పెరుగుతుంది. అలాగే జీర్ణ క్రియ ఆరోగ్యంగా ఉండటంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉండటం, నిద్రలేమి సమస్యలు తొలగిపోవడం వంటివి కూడా జరుగుతాయి. రోజూ ఏదో ఒక సమయంలో పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా రావు. ఇందులో ఆరోగ్యమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలను కూడా దరిచేరనియ్యవు. అయితే పాలు ఎక్కువగా తాగడం వల్ల బరువు పెరుగుతారని కొందరు అంటుంటారు. నిజంగానే పాలు తాగితే బరువు పెరుగుతారా? ఇందులో నిజమెంత? పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. పాలలో కాల్షియం, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే ఇందులో ఆరోగ్యమైన కొవ్వులు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా బరువును కూడా పెంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారు పాలు తాగకపోవడమే బెటర్ అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి వంటి పోషకాలు బరువు పెరగడానికి బాగా సాయపడతాయి.

# బ్రేక్ ఫాస్ట్‌లో చద్దన్నం తింటున్నారా..?



భారత దేశంలో చాలా మంది పెరుగుకు అలవాటుపడి ఉంటారు. ఎన్ని కూరలతో తిన్న చివరికి పెరుగుతో తినకుండా భోజనం ముగించరు. అయితే చాలా మంది కర్డ్‌ను మధ్యాహ్నం లేదా రాత్రికి ఎక్కువగా తీసుకుంటారు. బ్రేక్ ఫాస్ట్‌గా దోశ, ఇడ్లీ, బొండా, పెసరట్టు, ఉప్మా వంటి వాటికి ఎక్కువ ప్రిఫర్ చేస్తారు. మరికొంత మందికి బ్రేక్ ఫాస్ట్ చేయడమంటేనే చాలా బద్ధకం. అలా బ్రేక్ ఫాస్ట్‌ను స్కిప్ చేసేసి డైరెక్ట్ లంచ్ చేసేస్తుంటారు కొంతమంది. మరికొందరేమో.. ఏదో ఒకటి కడుపులో పడేస్తే.. అలా ఉంటుంది కదా అని ఏది పడితే అది తినేస్తారు. దీనివల్ల అనారోగ్యం పాలవుతారు. అయితే అప్పట్లో మన పెద్దలు చద్దన్నం తిని ఎంత ఆరోగ్యంగా ఉండేవారో మనందరికీ తెలిసిందే. వారికి ఎలాంటి వ్యాధులు కూడా వచ్చేవి కావు. ఇక మనం తినే ఆహారమే మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే అల్పాహారం సరిగా తీసుకోవాలి. మనం ఉదయం పూట తినే ఫుడ్డే మనం రోజంతా ఎలా ఉంటామో డిసైడ్ చేస్తుంది. అందుకే నిపుణులు కూడా కచ్చితంగా బ్రేక్ ఫాస్ట్ చేయండి అని చెబుతారు. అయితే మనం మార్నింగ్ తినే ఆహారంలో ఎన్ని పోషకాలు ఉంటే అంత మంచిది. మార్నింగ్ తీసుకునే ఆహారంలో పోషకాలు ఉండాలంటే.. చద్దన్నంలాంటివి తినడం ఇంకా బెటర్. మరి ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్‌గా చద్దన్నం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు మనం చూద్దాం.. చద్దన్నం తయారీ: చద్దన్నం కోసం ముందురోజు రాత్రే అన్నం కొద్దిగా ఎక్కువగా వండుకోవాలి. అలా వండుకున్న రైస్‌లో పాలు పోయాలి. అనంతరం తోడు పెట్టాలి. దీంతో రాత్రికి రాత్రి అది పులుస్తుంది. ఉదయం వరకు చద్దన్నంగా తయారవుతుంది. అయితే రాత్రి మట్టి కుండలో ఉంచితే ఇంకా మంచిది. దీని వల్ల అది ఇంకా టేస్టీగా అవుతుంది. ఇలా తయారైన చద్దన్నం మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ లాగా తీసుకోండి. అందులో నిమ్మకాయ రసం పిండి.. పచ్చిమిరపకాయలు, ఉల్లిపాయలతో కలిపి తింటే అమృతంలా ఉంటుంది.

**చద్దన్నంతో లాభాలు:** 1) చద్దన్నంలో అనేక పోషకాలు ఉన్నాయి. అలాగే ఇందులో కార్బోహైడ్రేట్లు, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, కాల్షియం సమృద్ధిగా దొరుకుతాయి. దీని వల్ల మీ శరీరానికి శక్తి వస్తుంది. 2) అదే విధంగా ఎముకలు కూడా దృఢంగా తయారవుతాయి. రోజంతా పని చేయడానికి కావలసిన శక్తి వస్తుంది. నీరసం, నిస్సత్తువ తగ్గి చురుగ్గా పని చేస్తారు. 3) దీనిలో మన జీర్ణవ్యవస్థకు అవసరం అయ్యే.. మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యల నుంచి కూడా రక్షిస్తుంది. 4) అంతేకాక ఇది తింటే.. అల్సర్ తగ్గుతుంది. హైబీపీని తగ్గిస్తుంది. రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం కూడా సరిగ్గా అవుతుంది. 5) ఎవరికైనా శరీరంలో వేడి ఎక్కువగా ఉంటే చద్దన్నం తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వేసవిలో అయితే చద్దన్నం ఇంకా మంచిది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.



# చలికాలంలో ఆరోగ్యానికి ఇవి పవర్ బూస్టర్..?

శీతాకాలం మొదలైంది. చలికాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చలికాలం అనేక సీజనల్ వ్యాధులను తెస్తుంది. శీతాకాలంలో జలుబు, దగ్గు, జ్వరం, ఫ్లూ..అనేక ఇతర సీజనల్ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ఈ క్రమంలో మనం తీసుకునే ఆహారం పట్ల చాలా శ్రద్ధ వహించాలి. కాలానుగుణ వ్యాధులను నివారించడానికి.. బలమైన రోగనిరోధక శక్తిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇది మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చలికాలంలో ఈ ఆహార పదార్థాలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు దరి చేరవు. చలికాలంలో వ్యాధులు రాకుండా ఉండాలంటే.. సీజనల్ పండ్లు, కూరగాయలు తినడం చాలా ముఖ్యమైనది. అంతేకాకుండా.. కొన్ని పప్పులు, గింజలను తినడం వల్ల సీజనల్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాటిలో విటమిన్లు, ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చలికాలంలో మన రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతాయి. బాదం పప్పు: బాదంపప్పు తింటే ఆరోగ్యానికి ఎల్లప్పుడూ మేలు చేస్తుంది. బాదం అత్యంత ప్రజాదరణ పొందింది. దీనిని ఎక్కువగా వినియోగిస్తారు. ఇందులో జింక్ ఉంటుంది.. ఇది శరీర కణజాలాలను సరిచేయడంలో, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బాదంలో విటమిన్ 'ఇ' కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది. వేరుశెనగ: చలికాలంలో వేరుశెనగలను ఎక్కువగా తింటారు. వేరుశెనగలు రోగనిరోధక శక్తిని, కణాల పునరుత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. శీతాకాలంలో వేరుశెనగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల నుండి మనల్ని రక్షించడంలో మేలు జరుగుతుంది. గుమ్మడికాయ గింజలు: గుమ్మడికాయ గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గుమ్మడికాయ గింజలలో ఆరోగ్యకరమైన ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తికి ముఖ్యమైనవి. అవిసె గింజలు: చలికాలంలో వ్యాధులు రాకుండా ఉండేందుకు అవిసె గింజలను తీనడం మంచిది. అవిసె గింజల్లో కూడా ఒమేగా-3, కొవ్వు ఆమ్లాలు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి మన రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.

## వేస్ట్ అని ఈ గింజలను పడేస్తున్నారా..!



డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉండాలని చాలా మంది రోజూ కూడా తప్పకుండా డైట్‌లో డ్రైఫ్రూట్స్‌ను యాడ్ చేసుకుంటారు. ఈ డ్రైఫ్రూట్స్‌లో కొందరు తప్పకుండా ఖర్జూరం తింటారు. స్వీట్‌గా, టేస్టీగా ఉండే ఖర్జూరాన్ని ఎక్కువ మోతాదులోనే తింటారు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే బరువును పెంచడంలో బాగా సాయపడుతుంది. ఉదయం పూట ఖర్జూరం తినడం వల్ల రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇందులో జింక్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ సౌందర్యాన్ని పెంచడంలో కూడా బాగా ఉపయోగపడతాయి. అయితే సాధారణంగా ఖర్జూరం గింజలతో ఉంటుంది. ఈ మధ్య కాలంలో కొన్ని సీడ్ లెస్ ఖర్జూరం గింజలు లభ్యమవుతున్నాయి. అయితే కేవలం ఖర్జూరం వల్ల మాత్రమే కాకుండా ఇందులోని గింజల వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చాలామంది ఖర్జూరం తినేసి గింజలను పడేస్తుంటారు. మీరు కూడా ఇలానే చేస్తున్నట్లయితే తప్పకుండా ఈ గింజలు వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకోవాలి. మరి ఈ ఖర్జూరం గింజల వల్ల శరీర ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో ఆలస్యం లేకుండా తెలుసుకుందాం. ఖర్జూరంలోనే కాకుండా ఆ గింజల్లో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన ప్రయోజనాలను అన్నింటిని అందిస్తాయి. సాధారణంగా అందరూ కాఫీ పౌడర్‌తో టీ చేసుకుంటారు. ఆరోగ్యంగా ఉండాంటే ఈ ఖర్జూరం గింజలతో కూడా కాఫీ తయారు చేసుకోవచ్చు. సాధారణంగా కాఫీ పౌడర్‌లో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు. కానీ ఈ ఖర్జూరం గింజల్లో కెఫిన్ అంతగా ఉండదు. దీంతో కాఫీ చేసి తాగడం వల్ల ఆరోగ్యానికి మంచి ఫలితాలు ఉంటాయి. ఈ ఖర్జూరం గింజలతో తయారు చేసిన కాఫీ తాగడం వల్ల ఆరోగ్యంగా బరువు తగ్గడం, డయాబెటిస్ సమస్య తగ్గడం, లైంగిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ గింజల్లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా బాగా సాయపడతాయి. ఖర్జూరం గింజలతో కాఫీ పౌడర్ చేసుకోవాలంటే ముందుగా గింజలను తీసుకోవాలి. వీటిని బాగా శుభ్రం చేసి ఆరబెట్టాలి. ఎలాంటి తేమ లేకుండా గింజలు పొడిగా ఉండాలి. ఈ గింజలు కాస్త రంగు మారే వరకు వేయించాలి. ఆ తర్వాత వీటిని మొత్తగా పౌడర్‌లా తయారు చేసుకోవాలి. ఇలా తయారు చేసుకున్న పౌడర్‌ను గాజు సీసాలో నిల్వ చేసుకుంటే దాదాపుగా నెల నుంచి రెండు నెలల వరకు నిల్వ ఉంటుంది. ఎలాంటి తేమ తగలకుండా ఈ గింజల పౌడర్‌ను ఉంచుకోవాలి. సాధారణంగా కాఫీ పౌడర్‌తో కాకుండా ఈ పౌడర్ వేసి కాఫీ చేసుకుంటే చాలు. తీపి కావాలంటే తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ కాఫీని డైలీ తాగడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. మొదట్లో మీకు ఈ కాఫీ నచ్చకపోవచ్చు. కానీ అలవాటు అయ్యే కొలది ఈ కాఫీ తప్పకుండా నచ్చుతుంది.

# ఒడుదొడుకుల్లో కొనసాగుతున్న స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ మార్కెట్లలో వరుసగా రెండో రోజు అదే ఊగిసలాట నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో పాటు ఈ వారంలో వెలువడబోయే ద్రవ్యోల్బణ గణాంకాలపై మదుపర్లు దృష్టిపెట్టడంతో మంగళవారం కూడా సూచీలు ఊగిసలాడుతున్నాయి. 250 పాయింట్లకు పైగా లాభాల్లో మొదల్కెన సెన్సెక్స్ కాసేపటికే ఆరంభ లాభాల్లో కొంత కోల్పోయింది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 77 పాయింట్లు పెరిగి 79,591 వద్ద, నిఫ్టీ 37 పాయింట్ల లాభంతో 24,179 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 1 పైసా పెరిగి 84.39గా ట్రేడ్ అవుతోంది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హిందాల్కో, ఐసీఐసీఐ బ్యాంక్, ఓఎన్జీసీ, ట్రెంట్ షేర్లు రాణిస్తుండగా.. బ్రిటానియా, ఏషియన్ పెయింట్స్, రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. అమెరికాలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోయే రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలపై మదుపర్లు ఆశాజనకంగా ఉన్నారు. దీంతో సోమవారం నాటి ట్రేడిరగ్‌లో అమెరికా సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఎస్ అండ్ పీ 500 సూచీ 0.10శాతం, నాస్‌డాక్ 0.06శాతం, డోజోన్స్ 0.69శాతం మేర పెరిగాయి. అయితే, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మాత్రం మంగళవారం మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 1.1శాతం మేర కుంగింది. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.38శాతం, దక్షిణ కొరియా కోస్పి సూచీ 0.88శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ మాత్రం 0.54శాతం లాభాల్లో ఉంది.



# ట్రంప్ పాలనా కాలంలో రూపాయి మరో 8-10% క్షీణించొచ్చు

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండో హయాంలో, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 8-10% క్షీణించే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక అభిప్రాయపడిరది. ట్రంప్ తొలివిడత పాలనా కాలంలో రూపాయి విలువ 11% డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ సోమవారం జీవనకాల కనిష్ఠమైన 84.39 తాకింది. మరికొంత కాలం రూపాయి విలువ క్షీణత కొనసాగి, ఆ తర్వాత బలపడుతుందని అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ విజయం సాధించాక.. స్టాక్ మార్కెట్లు, క్రిప్టో కరెన్సీల వంటి పెట్టుబడి సాధనాల వైపు మదుపర్ల ఆసక్తి పెరిగింది. ప్రధాన క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ విలువ సోమవారం 82,000 డాలర్ల రికార్డు స్థాయికి చేరడం మదుపర్ల దూకుడుకు అద్దం పడుతోంది. 'భారత్‌కు ట్రంప్ విజయం సవాళ్లు, అవకాశాలను అందించొచ్చు. ఆ దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాల పెంపు, హెచ్-1బీ వీసాలపై ఆంక్షలు, డాలరు బలోపేతానికి చర్యల వంటివి మన ఆర్థిక వ్యవస్థ ఒడుదొడుకులకు కారణం అయ్యే అవకాశముందని నివేదిక తెలిపింది. అయితే చైనా ప్లస్ వన్ విధానం మరింత విస్తరించి, దీర్ఘకాలంలో భారత్ తయారీ రంగ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు అవకాశం ఉంద'ని ఎస్‌బీఐ తెలిపింది.

# ఒఎన్‌జిసికి బంఫర్ లాభాలు

దేశంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి కంపెనీ, ప్రభుత్వ రంగంలోని ఒఎన్‌జిసి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 17 శాతం వృద్ధితో రూ.11,984 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,238 కోట్ల లాభాలు నమోదు చేసింది. అదే సమయంలో రూ.35,163 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 4 శాతం తగ్గి రూ.33,881 కోట్లుగా ప్రకటించింది. సోమవారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో ఇన్వెస్టర్లకు డివిడెండ్‌ను అందించాలని నిర్ణయించారు. ఆర్థిక సంవత్సరం 2024-25గాను మధ్యంతర డివిడెండ్ కింద ప్రతీ రూ.5 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.6 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీని రికార్డ్ తేదిని నవంబర్ 20గా ప్రకటించింది. సోమవారం



ఎన్ఎస్ఇలో ఒఎన్‌జిసి షేర్ విలువ 2.02 శాతం తగ్గి రూ.257.25 వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) 2024 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 63 శాతం వృద్ధితో రూ.2,374 కోట్ల నికర లాభాలు సాధించింది. వడ్డీయేతర ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,458 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఐ స్థూల నిరుర్థక ఆస్తులు 5.84 శాతంగా ఉండగా.. గడిచిన క్యూ2 ముగింపు నాటికి 143 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 4.41 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 1.54 శాతం నుంచి 0.94 శాతానికి దిగివచ్చాయి. క్రితం క్యూ2లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.19,872 కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.16,659 కోట్ల ఆదాయం చోటు చేసుకుంది. క్రితం క్యూ2లో నికర వడ్డీ ఆదాయం 4 శాతం వృద్ధితో రూ.5,986 కోట్లుగా.. వడ్డీయేతర ఆదాయం 49 శాతం ఎగిసి రూ.2,518 కోట్లకు చేరింది.

# పొదుపు కోసం గుల్లక్ సేవింగ్ ఎకౌంట్



ఖాతాదారులతో పొదుపు చేయించడమే లక్ష్యంగా సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని 60వేల పైగా ఫినో బ్యాంక్ మర్చంట్ పాయింట్లలో కేవలం 15 నిమిషాల్లోనే ఈ సేవింగ్ ఖాతాను, డెబిట్ కార్డును పొందవచ్చన్నారు. ఇందులో ఖాతాదారులు వార్షిక ప్లాన్ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణం గా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా ఉందన్నారు. ఈ ఖాతాలో ఏడాదికి 7.75 శాతం ఆకర్షణీయ వడ్డీ రేటు లభిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ నెల కొత్తగా 300-500 మర్చంట్ పాయింట్లను అందుబా టులోకి తెస్తున్నామన్నారు. ఈ రీజియన్‌లో 6.3 లక్షల పైగా ఖాతాదారులున్నారన్నారు. నెలకు రూ.250-300 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందన్నారు.

# మారుతీ కొత్త డిడిజైర్ రూ.6.79- 10.14 లక్షలు



మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) తన క్యాంపాక్ట్ సెడాన్ కారు అయిన డిజైర్‌లో, నాలుగో తరం మోడల్‌ను పెట్రోల్, సీఎన్‌జీ ఆప్షన్లతో సోమవారం ఆవిష్కరించింది. నాలుగు వేరియంట్లలో ఈ కారు లభ్యమవుతుందని కంపెనీ తెలిపింది. ఈ కారు ధరల శ్రేణి రూ.6.79-10.14 లక్షలు (దిల్లీ ఎక్స్‌షోరూం). అన్ని వేరియంట్లు మాన్యువల్ గేర్‌బాక్స్‌తో లభ్యమవుతున్నాయి. రెండు వేరియంట్లలో ఏఎమ్‌టీ, సీఎన్‌జీ ఆప్షన్ ఉంది. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, రేర్ డీఫాగర్, హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీసీ, త్రీ పాయింట్ సీట్ బెల్ట్స్, 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ తెర తదితర ఫీచర్లున్నాయి. సన్‌రూఫ్, రేర్ ఏసీ వెంట్స్, క్రూయిజ్ కంట్రోల్‌ను ఈ మోడల్‌లో తొలిసారిగా తీసుకొచ్చారు. మాన్యువల్ వేరియంట్‌లో 24.79 కి.మీ మైలేజీ, ఏఎమ్‌టీకి 25.71 కి.మీ. మైలేజీ వస్తుందని కంపెనీ తెలిపింది. కొత్త డిజైర్ అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు మారుతీ సుజుకీ ఇండియా ఎండీ, సీఈఓ హిసాషి టకూచి వివరించారు. గ్రామీణ మార్కెట్ పుంజుకోవడంతో, ప్రారంభ స్థాయి చిన్న కార్ల అమ్మకాల్లో క్షీణతను నిలువరించ గలిగినట్లు మారుతీ సుజుకీ తెలిపింది. ఎస్‌యూవీల అమ్మకాలు వేగంగా పెరుగుతున్నా, సెడాన్ విభాగంలో మార్కెట్ వాటా పెంచుకోవడంపై నమ్మకంగా ఉన్నట్లు కంపెనీ ఎండీ పేర్కొన్నారు. దేశీయ ప్రయాణికుల వాహన విభాగంలో కంపెనీకి 40% పైగా వాటా ఉండగా.. సెడాన్ విభాగంలో 50 శాతానికి పైగా వాటా ఉంది. ప్రారంభ స్థాయి సెడాన్ విభాగంలో ఏప్రిల్-సెప్టెంబరులో 61% వాటాను ఈ కంపెనీ సాధించింది. దేశీయంగా అన్ని కంపెనీల ప్రయాణికుల వాహనాల అమ్మకాల్లో సెడాన్ వాటా 8 శాతమే కావడం గమనార్హం. 2030-31 నాటికి ఆరు కొత్త విద్యుత్ వాహనాలను మార్కెట్లోకి ప్రవేశపెట్టాలన్న ప్రణాళికకు కట్టుబడి ఉన్నట్లు ఆయన అన్నారు.

# కేంద్రం కీలక నిర్ణయం..!

## త్వరలో ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పే ఛాన్స్!

ఉద్యోగుల సంరక్షణ కోసం కేంద్రం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కింద ఉన్న ఉద్యోగుల గరిష్ఠ వేతన పరిమితిని పెంచాలని కేంద్రం భావిస్తోంది. త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈపీఎఫ్‌వో గరిష్ఠ వేతన పరిమితి రూ. 15వేలు ఉండగా.. దీన్ని రూ.21వేలకు పెంచనున్నట్లు సమాచారం. అలాగే ఉద్యోగుల సంఖ్య పరిమితిని కూడా తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 20 అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు తప్పనిసరిగా ఈపీఎఫ్ఓలో చేరాల్సిఉండగా.. ఈ సంఖ్యను 10-15కు తగ్గించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితిని చివరిసారిగా 2014లో సవరించారు. అప్పట్లో రూ.6,500గా ఉన్న మొత్తాన్ని రూ.15వేలకు పెంచారు.




మరోసారి వేతన పరిమితిని పెంచితే ఉద్యోగుల భవిష్యనిధి ఖాతాకు జమ అయ్యే మొత్తం కూడా పెరగనుంది. సాధారణంగా ఉద్యోగి వాటాగా వేతనంపై 12 శాతం, యజమాని వాటా 12 శాతం చెల్లిస్తారు. ఉద్యోగి వాటా పూర్తిగా ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. యజమాని వాటా నుంచి 8.33 శాతం పింఛను పథకంలో.. మిగతా మొత్తం ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. గరిష్ఠ వేతన పరిమితిని పెంచితే ఆ మేరకు ఉద్యోగి, యజమాని చెల్లించాల్సిన వాటా పెరుగుతుంది.

# కొత్త ఫీచర్‌తో సగం ధరకే ఫుడ్ అందించనున్న జొమాటో




ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో ప్రత్యేక ఫీచర్‌ని తీసుకొచ్చింది. జొమాటో ఈ కొత్త ఫీచర్‌కి 'ఫుడ్ రెస్క్యూ' అని పేరు పెట్టింది. ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు రద్దు చేసిన ఆర్డర్‌లను తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఆహారాన్ని వృధా చేయడాన్ని నిరోధించేందుకు జొమాటో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఫీచర్‌ని ఉపయోగించడం ద్వారా మీరు చాలా తక్కువ ధరలకు ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు. జొమాటో సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ రద్దు చేసిన ఆర్డర్‌లను జొమాటో ఏమాత్రం ప్రోత్సహించదని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ%లో రాసుకొచ్చారు. ఆర్డర్ క్యాన్సల్ చేయడం ద్వారా ఆహారం వృథా అవుతోంది. జొమాటోపై కఠినమైన విధానం, ఆర్డర్ రద్దు విషయంలో నో-రీఫండ్ పాలసీ ఉన్నప్పటికీ కస్టమర్లు 4 లక్షల ఆర్డర్‌లను రద్దు చేశారని ఆయన చెప్పారు. ఇది మాకు ఆందోళన కలిగించే అంశమని, ఆహారాన్ని వృధా చేయడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అరికట్టాలన్నారు. అందుకే ఫుడ్ రెస్క్యూ ఫీచర్‌ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే, రెస్టారెంట్ భాగస్వామి ప్రారంభ ఆర్డర్ కోసం చెల్లించబడుతుంది. ఆర్డర్ రద్దు చేయబడి, కొత్త కస్టమర్ దానిని క్లెయిమ్ చేస్తే.. అతను అమౌంట్‌లో కొంత భాగాన్ని డిస్కౌంట్ పొందుతాడు. ఫుడ్ రెస్క్యూ ఫీచర్‌లో పాల్గొనకూడదనుకునే భాగస్వాములు తమ భాగస్వామి యాప్, డ్యాష్‌బోర్డ్‌ని ఉపయోగించి సులభంగా నిలిపివేయవచ్చు. కొత్త కస్టమర్‌కు ప్రారంభ పికప్, చివరి డెలివరీతో సహా మొత్తం సేవ కోసం డెలివరీ భాగస్వామికి చెల్లించబడుతుంది. ఇటీవల, జొమాటో అనేక కొత్త ఫీచర్లను చురుకుగా పరిచయం చేస్తోంది. వీటిలో 'బ్రాండ్ ప్యాక్‌లు' ఉన్నాయి. ఇవి వారు తరచుగా ఆర్డర్ చేసే రెస్టారెంట్‌ల నుండి ఆహారంపై అదనపు తగ్గింపులను అందిస్తాయి.

# ఛాంపియన్స్ ట్రోఫీ -2025 నుంచి పాకిస్థాన్ ఔట్ ?




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ వద్ద ఉన్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 మధ్య టోర్నీ జరగనుంది. కరాచీ, లాహెూర్, రావల్పిండి నగరాల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే షెడ్యూల్‌ను సిద్ధం చేసిన పీసీబీ.. ఐసీసీకి పంపింది. బీసీసీఐ కారణంగా కారణంగా ఐసీసీ ఇంకా షెడ్యూల్‌ను రిలీజ్ చేయని విషయం తెలిసిందే. అయితే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడానికి పీసీబీ అంగీకరించకపోతే.. టోర్నీ మొత్తాన్ని దక్షిణాఫ్రికాలో నిర్వహించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్థాన్‌కు వెళ్లి ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు భారత జట్టు సిద్ధంగా లేదు. టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తేనే పాల్గొంటామని ఐసీసీకి బీసీసీఐ తేల్చి చెప్పింది. టీమిండియా ఆడే మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించాలని పీసీబీని ఐసీసీ కోరింది. ఐసీసీ ప్రతిపాదనకు పీసీబీ అంగీకరించలేదని తెలుస్తోంది. తమ ఆతిథ్య హక్కులను తగ్గిస్తే.. ఏకంగా టోర్నీని వీడాలని పాకిస్తాన్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. అంతేకాదు ఇరు దేశాల మధ్య వివాదాలు పరిష్కారమయ్యే వరకు భారత్‌లో జరిగే ఏ ఐసీసీ ఈవెంట్లలోనూ పాల్గొనకూడదని పాక్ భావిస్తోందట. ప్రస్తుత పరిస్థితులను చూస్తే.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి పాకిస్థాన్ వైదొలిగే అవకాశం ఉంది. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడానికి పీసీబీ అంగీకరించకపోతే.. టోర్నీ మొత్తాన్ని దక్షిణాఫ్రికాలో నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వం, పీసీబీ మధ్య చర్చలు జరుగుతున్నాయని.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బోర్డు పనిచేస్తుందని ఓ పీసీబీ అధికారి తెలిపారు. 2012 నుండి దాయాది దేశాలు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడలేదు. భారత్ వేదికగా జరిగిన ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023లో పాకిస్తాన్ ఆడిన విషయం తెలిసిందే. ఆసియా కప్‌ను పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ నిరాకరించడంతో.. టీమిండియా మ్యాచులు శ్రీలంకలో జరిగాయి.



# అందుకే ఎల్ఎస్‌జీ నుంచి బయటికి వచ్చా

ఐపీఎల్ 2025 మెగా వేలం నవంబర్ 24, 25వ తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరగనుంది. ఐపీఎల్ మెగా వేలంకు ముందు ఫ్రాంచైజీలు తమ రిటెన్ లిస్టును ప్రకటించిన విషయం తెలిసిందే. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) ఫ్రాంచైజీ నుంచి టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ బయటికొచ్చేశాడు. రాహుల్‌ను రిటైన్ చేసుకోవడానికి ఎల్ఎస్‌జీ ఆసక్తి చూపినా.. అతడు అందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. గత సీజన్‌లో ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయెంకా మైదనంలోనే ఆగ్రహం వ్యక్తం చేయడంతో రాహుల్ ఆ ఫ్రాంచైజీకి దూరం కావాలని నిర్ణయించుకున్నాడట. ఇటీవల స్టార్‌స్పోర్ట్స్‌కు కేఎల్ రాహుల్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదల కాగా.. ఎల్ఎస్‌జీని వీడటానికి గల కారణాలను అతడు వెల్లడిరచాడు. తన ప్రయాణంను కొత్తగా ప్రారంభించాలనుకుంటున్నానని, తనదైన ఆట ఆడేందుకు స్వేచ్ఛ అవసరం ఎల్ఎస్‌జీ నుంచి బయటికి వచ్చానని చెప్పాడు. 'ఐపీఎల్‌ను కొత్తగా ప్రారంభించాలనుకుంటున్నా. నా ఆట ఆడేందుకు స్వేచ్ఛ అవసరం కాబట్టి ఎల్ఎస్‌జీ నుంచి బయటికి వచ్చా. జట్టు వాతావరణం తేలికగా ఉండి.. స్వేచ్ఛ లభించే జట్టు తరఫున ఆడాలనుకుంటున్నా' అని రాహుల్ పేర్కొన్నాడు. ఐపీఎల్ మెగా వేలంలో కేఎల్ రాహుల్‌కు భారీ ధర పలికే అవకాశం ఉంది. కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉండటం, వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కావడంతో ఫ్రాంచైజీలు రాహుల్ కోసం తీవ్రంగా పోటీపడే అవకాశముంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రాహుల్ కోసం భారీ మొత్తం వెచ్చించేందుకు సిద్ధమైందట. పంజాబ్ కింగ్స్, ఢల్లీ క్యాపిటల్స్ కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.

# మూడో టీ20 నుంచి ముగ్గురు ఔట్




భారత్–దక్షిణాఫ్రికా మధ్య 4 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగుతోంది. ఆదివారం జరిగిన ఈ సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా అద్భుతంగా పుంజుకుని విజయం సాధించి సిరీస్‌ను 1–1తో సమం చేసింది. ఆ తర్వాత ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ సేన మూడో టీ20 మ్యాచ్‌పై దృష్టి సారించింది. ఈ సిరీస్‌లో ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ నవంబర్ 13న సెంచూరియన్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పునరాగమనం చేయాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కొన్ని మార్పులతో బరిలోకి దిగుతుంది. కాబట్టి మూడో టీ20 మ్యాచ్‌కు దూరమయ్యే భారత జట్టులోని ముగ్గురు ఆటగాళ్లను మీకు తెలియజేద్దాం. 3. తిలక్ వర్మ.. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఈ టీ20 సిరీస్‌లో తిలక్ వర్మ బ్యాటింగ్ యూనిట్‌లో ప్రధాన బ్యాట్స్‌మెన్‌గా చోటు దక్కించుకున్నాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లలో తిలక్ వర్మ శుభారంభం అందించినా, తన ఇన్నింగ్స్‌ను పెద్దగా చేయలేకపోయాడు. అటువంటి పరిస్థితిలో, తిలక్ వర్మను మూడవ టీ20 మ్యాచ్ నుండి తప్పించవచ్చు మరియు మరికొందరు బ్యాట్స్‌మన్‌ను ప్రయత్నించవచ్చు. 2. అవేష్ ఖాన్.. ఈ టూర్‌లో టీమిండియా ఫాస్ట్ బౌలర్ అవేశ్ ఖాన్‌కు అవకాశం లభించడంతో తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాడు. అయితే అవేష్ ఖాన్ నటన ప్రత్యేకంగా ఏమీ లేదు. తొలి టీ20 మ్యాచ్‌లో అవేశ్‌కి కచ్చితంగా 2 వికెట్లు లభించినా ఆ ప్రత్యేక లయలో కనిపించలేదు. రెండో మ్యాచ్‌లోనూ అదే తరహా బౌలింగ్ జరిగింది. ఈ బౌలర్‌కు ఎక్కడా వికెట్ దక్కలేదు. అటువంటి పరిస్థితిలో, అతను ఇప్పుడు మూడవ మ్యాచ్‌లో తొలగించబడవచ్చు. 1. అభిషేక్ శర్మ.. భారత క్రికెట్ జట్టు యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20లో వరుసగా అవకాశాలను అందుకుంటున్నాడు, కానీ ఈ బ్యాట్స్‌మన్ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోతున్నాడు.



# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ..

## ఎవరెన్ని సార్లు టైటిల్ గెలుచుకున్నారంటే

నవంబర్ 22 నుంచి భారత్ – ఆస్ట్రేలియా మధ్య ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ ట్రోఫీ కింద ఇరు జట్ల మధ్య 5 టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో తొలి మ్యాచ్ పెర్త్ క్రికెట్ స్టేడియంలో, రెండో మ్యాచ్ అడిలైడ్‌లో, మూడో టెస్టు బ్రిస్బేన్‌లో, నాలుగో టెస్టు మెల్‌బోర్న్‌లో, చివరి మ్యాచ్ సిడ్నీలో జరగనుంది. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ చరిత్ర నిజానికి చాలా పాతది. 1947 నుండి 1992 వరకు భారతదేశం – ఆస్ట్రేలియా మధ్య 50 టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. 1996లో రెండు క్రికెట్ బోర్డులు కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా, క్రికెట్ ఆస్ట్రేలియాలు లెజెండరీ టీమిండియా ఆటగాడు సునీల్ గవాస్కర్, ఆస్ట్రేలియా ఆటగాడు అలన్ బోర్డర్ సాధించిన విజయాలను గౌరవించేందుకు బోర్డర్–గవాస్కర్ ట్రోఫీని ప్రవేశపెట్టాయి. బోర్డర్, గవాస్కర్ తమ తమ జట్ల కోసం టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగులు చేసిన మొదటి క్రికెటర్లు. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ కింద ఇప్పటివరకు 16 సిరీస్‌లు జరిగాయి. వీటిలో భారతదేశంలో 9 సార్లు, ఆస్ట్రేలియాలో 7 సార్లు నిర్వహించబడిరది. భారత్ 10 సిరీస్‌లు గెలుచుకోగా, ఆస్ట్రేలియా 5 సిరీస్‌లను గెలుచుకుంది. 2003–04 సిరీస్ మాత్రమే డ్రా అయింది. ఆ సమయంలో భారత్ ఆస్ట్రేలియాలో పర్యటించింది. 1996 నుంచి ఇప్పటి వరకు ఆడిన 57 టెస్టుల్లో భారత్ 24, ఆస్ట్రేలియా 21 విజయాలు సాధించగా, 12 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఆస్ట్రేలియా చివరిసారిగా 2014లో టెస్టు సిరీస్‌లో భారత్‌ను ఓడిరచింది. అప్పటి నుండి, భారత్ 4 బోర్డర్–గవాస్కర్ సిరీస్‌ను గెలుచుకుంది. 2017లో స్వదేశంలో భారత్ 2–1తో ఆస్ట్రేలియాను ఓడిరచింది. దీని తర్వాత 2018–19లో ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. ఆ తర్వాత 2020–21లో ఆస్ట్రేలియా గడ్డపై భారత్ మళ్లీ సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరిసారిగా 2023లో భారత్ 2–1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సంబంధించి రికార్డ్స్ చూస్తే.. ఈ ట్రోఫీలో భారత మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడుగా రికార్డ్ క్రియేట్ చేసాడు. 34 మ్యాచ్‌ల్లో 65 ఇన్నింగ్స్‌ల్లో 56.24 సగటుతో 3,262 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 16 అర్ధ సెంచరీలు సాధించాడు. అతని అత్యుత్తమ స్కోరు 241లి పరుగులు. అలాగే రికీ పాంటింగ్ ఆస్ట్రేలియా తరపున 29 మ్యాచ్‌లు ఆడాడు. 54.36 సగటుతో 51 ఇన్నింగ్స్‌లలో 2,555 పరుగులు చేశాడు. 8 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించాడు. అతని అత్యుత్తమ స్కోరు 257 పరుగులు. నాథన్ లియాన్ ఈ ట్రోఫీలో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. 26 మ్యాచ్‌ల్లో 32.40 సగటుతో 116 వికెట్లు తీశాడు. అతను 3 సార్లు 4 వికెట్లు, 9 సార్లు 5 వికెట్లు తీసుకున్నాడు. అతని అత్యుత్తమ ప్రదర్శన 8/50. కాగా, భారత్ నుంచి రవిచంద్రన్ అశ్విన్ రెండో స్థానంలో నిలిచాడు. 22 మ్యాచ్‌ల్లో 28.36 సగటుతో 114 వికెట్లు తీశాడు. అతను తన పేరిట 7 సార్లు 5 వికెట్లు సాధించాడు. అతని అత్యుత్తమ ప్రదర్శన 7/103.

# ఘోర ప్రమాదం.. తృటిలో తప్పించుకున్న స్టార్ ప్లేయర్..

షార్జాలో ఆఫ్ఘనిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య జరిగిన మూడవ వన్డేలో స్టార్ ప్లేయర్‌కు తృటిలో ఓ ప్రమాదం తప్పింది. అదే సమయంలో ఈ సీన్ చూస్తే నవ్వు కూడా వస్తోంది. ఈ మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తలపై సహచరుడి షూ తగిలింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిజానికి షార్జాలో జరుగుతున్న ఈ వర్చువల్ ఫైనల్ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ బంతిని పట్టుకోవడానికి పరిగెత్తాడు. ఈ సమయంలో అతను బంతిని ఒడిసి పట్టేందుకు ప్రయత్నించాడు. అదే బంతిని పట్టుకోవడానికి వికెట్ కీపర్ రహ్మానుల్లా గుర్బాజ్ కూడా పరిగెత్తుతుండగా ఒక్కసారిగా రషీద్ అతని ముందు కనిపించాడు. రషీద్‌ను రక్షించేందుకు, అతను పరుగెత్తుకుంటూ వెళ్లి గాలిలోకి దూకాడు. అయితే, అతని షూ రషీద్ తలకు తగిలి అతని టోపీ కూడా పడిపోయింది. ఈ సమయంలో రషీద్ తీవ్రంగా గాయపడవచ్చు కానీ అతను తృటిలో తప్పించుకున్నాడు. రషీద్ ఖాన్ తృటిలో తప్పించుకున్న తర్వాత, ఆఫ్ఘనిస్తాన్ వికెట్ కీపర్ రహ్మానుల్లా గుర్బాజ్ అతని వద్దకు వచ్చి దిగ్గజ ఆటగాడికి క్షమాపణలు చెప్పాడు.


# తొలి మ్యాచ్‌లో మలేషియాపై భారత జట్టు భారీ విజయం



రాజ్‌గిర్‌లో జరుగుతున్న మహిళల ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ -2024లో భారత మహిళల హాకీ జట్టు తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి మలేషియాపై 4–0తో విజయం సాధించింది. భారత మహిళల హాకీ జట్టు తరఫున సంగీత కుమారి రెండు గోల్స్ చేయగా.. ప్రీతి దుబే, ఉదిత ఒక్కో గోల్ చేశారు. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన మ్యాచ్‌లో రెండో క్వార్టర్ మినహా మిగిలిన మూడు క్వార్టర్లలో భారత్ గోల్స్ చేసింది. తొలి క్వార్టర్‌లో భారత్ ఒక గోల్ చేసింది. దీని తర్వాత మూడో క్వార్టర్‌లో రెండు గోల్స్, నాలుగో క్వార్టర్‌లో ఒక గోల్ చేసారు. భారత్ తరఫున సంగీత కుమారి ఎనిమిది, 55వ నిమిషాల్లో గోల్స్ చేయగా.. ప్రీతి దూబే 43వ నిమిషంలో, ఉదిత 44వ నిమిషంలో గోల్స్ చేశారు. ఇక మంగళవారం భారత్ దక్షిణ కొరియాతో ఆడాల్సి ఉంది. అయితే, మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ గోల్స్ తేడాతో గెలిచినా.. కానీ, పెనాల్టీ కార్నర్‌లను గోల్‌గా మార్చడంలో జట్టు ఆటగాళ్లు విఫలమయ్యారు. మొత్తం మ్యాచ్‌లో భారత్‌కు 13 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయితే వాటిలో ఆటగాళ్లు కేవలం మూడిరటిని మాత్రమే గోల్‌గా మార్చగలిగారు. నేడు సాయంత్రం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ టోర్నీని లాంఛనంగా ప్రారంభించారు.

# న్యూజిలాండ్‌తో ఓటమిపై

## తొలిసారిగా మౌనం వీడిన గంభీర్..




న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో 0–3తో ఘోర పరాజయం తర్వాత గౌతం గంభీర్ తొలిసారిగా మౌనం వీడాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0–3 తేడాతో ఘోర పరాజయం తర్వాత తాను ఎదుర్కొన్న విమర్శలపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. భారత కోచ్‌గా గౌరవనీయమైన పాత్రను పోషించడం చాలా కష్టమని, అది తనకు తెలుసునని అన్నాడు. న్యూజిలాండ్‌తో ఓటమి 2012 తర్వాత స్వదేశంలో భారత్‌కు ఇదే తొలి టెస్టు సిరీస్ ఓటమి కాగా.. ఈ శతాబ్దంలో స్వదేశంలో 0–3 తేడాతో ఓటమి పాల్కెంది. ఇకపోతే, టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు దాదాపు పది రోజుల ముందే బయల్దేరింది. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గౌతమ్ గంభీర్ కొన్ని విషయాలను తెలిపాడు. తమకు ఆసీస్ చేతిలో ఓటమి తప్పదని, సీనియర్ ఆటగాళ్లు రోహిత్, విరాట్ ఫామ్‌పై చేస్తున్న విమర్శలను కోచ్ గౌతమ్ గంభీర్ కొట్టిపడేశాడు. టీమిండియా కుర్రాళ్లకు ఎప్పుడూ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూనే.. మరోవైపు ఫామ్‌లో లేని కేఎల్ రాహుల్ పైనా ఆయన స్పందించాడు. మొత్తానికి పెద్దమార్పులేమి లేకుండా ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ కు తాము సిద్ధమని ఆయన తెలిపాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని పరిస్థితులు ఎదుర్కోవడం చాలా కఠినమని ఆయన అన్నాడు. అక్కడి పరిస్థితులు ఇక్కడితో పోలిస్తే చాలా విభిన్నమన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Movie Time మూవీ టైమ్

# గ్రాండ్‌గా కంగువా రిలీజ్...

## కానీ సొంత స్టేజ్‌లో మాత్రం నిరాశే..?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా చిత్రం కంగువ. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42వ సినిమాగా వస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్న కంగువ నవంబర్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంతోపాటు వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సూర్య టీం ఇప్పటికే ప్రమోషనల్ టూర్‌లో బిజీగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటకలో ఫస్ట్ డే వేకువ జామునే 4 గంటల షోలు పడనున్నాయి. ఈ విషయంలో సూర్య అభిమానులు ఆనందంలో ఎగిరిగంతేస్తున్నప్పటికీ.. మరోవైపు హోం స్టేట్ తమిళనాడులో ఉన్న ఫ్యాన్స్ మాత్రం నిరాశలో మునిగిపోతున్నారు. దీనిక్కారణం తమిళనాడులో ప్రభుత్వం వేకువ జామున కంగువ స్పెషల్ షోలకు అనుమతివ్వడకపోవడమే. అయితే తమిళనాడులో స్క్రీనింగ్స్ ఉదయం 9 గంటల నుంచి మొదలు కానుంది. ఈ నేపథ్యంలో అదనపు షో వేసుకునేందుకు అవకాశమిచ్చిన తమిళనాడు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇది మేకర్స్‌కు గుడ్ న్యూస్ అయినప్పటికీ అభిమానులు మాత్రం ఉదయం పూట షోలు లేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





## ప్రభాస్, పూరీ కాంబో రిపీట్..?

తెలుగు సినిమా ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది టాప్ డైరెక్టర్లలో ఒకడు పూరీ జగన్నాథ్. తన కెరీర్‌లో ఎంతో మంది యాక్టర్లకు బ్రేక్ అందించాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా డాషింగ్ డైరెక్టర్‌కు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. పూరీ గ్లోబల్ స్టార్ ప్రభాస్‌తో మరోసారి పనిచేయబోతున్నాడన్న క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తుంది. అయితే ఈ ఇద్దరు ఏం సినిమా చేస్తున్నారనే కదా మీ డౌటు. స్పిరిట్ ప్రాజెక్ట్. అదేంటి అనుకుంటున్నారా..? మీరు చదివింది నిజమే. ఈ సినిమాకు పూరీ డైలాగ్స్ రాస్తున్నాడట. కాప్ డ్రామా నేపథ్యంలో వచ్చిన పోకిరి, టెంపర్ డైలాగ్స్ బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేశాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మళ్లీ ఇదే జోనర్‌లో రాబోతున్న స్పిరిట్ సినిమా కోసం డైలాగ్స్ రాసే విషయమై డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇటీవలే పూరీని సంప్రదించగా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్ సైడ్ టాక్. ఇదే నిజమైతే కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న స్పిరిట్‌ను పూరీ డైలాగ్స్ మరో రేంజ్‌కు తీసుకెళ్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే ప్రభాస్-పూరీ కాంబోలో వచ్చిన ఏక్ నిరంజన్, బుజ్జిగాడు సినిమాల్లోని డైలాగ్స్ ఎంత పాపులర్ అయ్యాయో తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే డైలాగ్స్ ఎలా ఉండబోతున్నాయన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

## అందుకే అమ్మ బయటకు రావటానికి ఇష్టపడదు : జూ.ఎన్టీఆర్



'స్టూడెంట్ నెం.1' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు మనవడు జూనియర్ ఎన్టీఆర్ ఆది, సింహాద్రి సినిమాతో తిరుగులేని మాస్ హీరోగా ఎదిగాడు ఇక ఆ తరువాత జూనియర్ ఎన్టీఆర్ నట ప్రస్థానం గురించి అంతా తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్న ఈ నందమూరి హీరో ఇటీవల 'దేవర' చిత్రంతో మరో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ దేవర, వరగా ద్విపాత్రాభినయంలో తన నటనతో మెప్పించాడు. నటుడిగా, డ్యాన్సర్‌గా ఎన్టీఆర్‌కు మంచి పేరుంది. ఈ తరం హీరోల్లో ఎన్టీఆర్ వన్ ఆఫ్ బెస్ట్ ఫర్‌ఫార్మర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఈ రోజు తాను నటనలో, డ్యాన్సుల్లో ఓ ప్రత్యేకత సంపాందించుకోవడానికి కారణం తన అమ్మే అంటున్నాడు ఎన్టీఆర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ " నీ కంటూ ఏదైనా స్పెషాలిటీ ఉన్నప్పుడే, నీదంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకుంటేనే నలుగురిలో గుర్తింపు వస్తుందని చెబుతుండేది. ఆమె మాటల ఇన్‌స్పిరేషన్‌తోనే కూచిపూడి నేర్చుకున్నాను. అమ్మ నుంచే అందరితో మాట్లాడటం తెలుసుకున్నా. చాలా మంది అమ్మలు తమ పిల్లల్ని ఒంటరిగా బయటికి పంపించడానికి రకరకాల కారణాలతో ఒప్పుకోరు. మా అమ్మ మాత్రం ఎక్కడికైనా ఒంటరిగా వెళ్లమనేది. ఏ విషయమైనా సొంతంగా తెలుసుకోమనేది. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఆమెప్పుడూ నా దగ్గర తన కష్టాల్ని దాచిపెట్టలేదు. కష్టాల నడుమనే ఎదగడం గొప్పదనం అని చెబుతుండేది. కష్టపడ్డ వారే ప్రతిఫలం అనుభవించాలి అంటుండేది. అందుకే నాకు హీరోగా ఎంతటి పేరొచ్చినా అమ్మ అసలు బయటికి రాదు. కష్టం నీదే కాబట్టి ప్రతిఫలం కూడా నీదే అనేది' అని అమ్మ గురించి విశేషాలను చెప్పుకొచ్చారు ఎన్టీఆర్.

## ప్రేక్షకుల ముందుకు బైరవంతో మంచు మనోజ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ క్రేజీ మూవీ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుండి విడుదల చేసిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ లకు మంచి స్పందనను రావడమే కాకుండా హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ మంచు మనోజ్ మాస్ అవతార్‌ని ప్రజెంట్ చేస్తూ ఇంటెన్స్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. 2024-11-12, 11.35.21. ఈ ఫస్ట్ లుక్‌ని గమనిస్తే.. వర్షంలో బ్లాక్ అండ్ బ్లాక్ దుస్తులలో గంభీరమైన పేస్ తో మనోజ్ యాక్షన్-ప్యాక్డ్‌గా కనిపించారు. ఈ సినిమాలో అతని పాత్ర ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో ఈ ఫస్ట్ లుక్‌తో అర్థమవుతోంది. ఈ యాక్షన్ పార్ట్ సినిమాలో మెయిన్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. నియో-నోయిర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న మూవీలో ప్రముఖ తారాగణం, సాంకేతిక సిబ్బంది ఉన్నారు. ఇప్పటికే విడుదలైన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లుక్, నారా రోహిత్ లుక్ లతో పాటు తాజాగా విడుదలైన మంచు మనోజ్ లుక్ సినిమాపై భారీగా అంచనాలను పెంచేవిగా ఉన్నాయి.

## రతికా రోజ్ గ్లామర్ షో



రతికా రోజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు తెలుగు బిగ్ బాస్ 7 సీజన్లు అడుగుపెట్టి తన అందాలతో ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది .బిగ్ బాస్ తెలుగు 7 లో తన టాస్కలతో పాటు అంద చందాలతో అదరగొట్టింది అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.రతికా రోజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు తెలుగు బిగ్ బాస్ 7 సీజన్లు అడుగుపెట్టి తన అందాలతో ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది .బిగ్ బాస్ తెలుగు 7 లో తన టాస్కలతో పాటు అంద చందాలతో అదరగొట్టింది అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈమె బిగ్‌బాస్ హౌస్‌లోకి 10వ కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చింది. నాల్గో వారంలో రతిక ఎలిమినేట్ అయ్యి.. మళ్లీ వైల్డ్ కార్డ్ అంటూ రీ ఎంట్రీ ఇచ్చింది.ఇక మరోవైపు రతిక కొన్నేళ్ల క్రితం బిగ్‌బాస్ 3 విజేత రాహుల్ సిప్లిగంజ్‌తో ఈమె ప్రేమాయణం నడిపించింది. ఇద్దరికి మనస్పర్థలు రావడంతో వాళ్ల బంధానికి బ్రేకప్ పడింది. తమిళంలో సూపర్ హిట్టయిన 'పిజ్జా' ఫ్రాంచైజీలో ఇప్పటి వరకూ మూడు లు వచ్చాయి. ఈ క్రమంలో ఇప్పుడు 'పిజ్జా 4: హోమ్ అలోన్' పేరుతో నాలుగో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో సీనియర్ నటుడు నాజర్ తనయుడు అభి హాసన్ హీరోగా నటిస్తుండగా.. హీరోయిన్ గా తెలుగు బిగ్ బాస్ ఫేమ్ రతిక రోజ్ ను ఎంపిక చేశారు. హారర్ థ్రిల్లర్ 'పిజ్జా 4: హోమ్ అలోన్' ని ప్రారంభించినట్లు నటి రతిక రోజ్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.